KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 | సంచిక :135 | మంగళవారం 15 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 | వెల: 3 రూ/-

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఎమర్జెన్సీ



రాజ్యాంగాన్ని కాలరాసి కాంగ్రెస్ నేతలు ఎమర్జెన్సీ తీసుకొచ్చార ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ట్యాంక్‌బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ దేశంలో ఎమర్జెన్సీ విధించి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను హరించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.

2 లో

తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## వేసవి సెలవులను ప్రకటించిన ప్రభుత్వం!



2 లో

# ఏపీ కేబినెట్ సమావేశం..

## చర్చకు రానున్న అమరావతి ఫేజ్ 2!



2 లో

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగనున్న ఆంధ్రప్రదేశ్ కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలు చర్చకు రాబోతున్నాయి. మరి ఆ ఎజెండాలో ఉన్న అంశాలేంటి? అమరావతికి సంబంధించి ప్రభుత్వ ప్రణాళికలేంటి? తెలుసుకుందాం.

# రజతోత్సవ సభపై ఉత్కంఠ!



## ఉద్యమ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురుతుందా?

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు చర్చనీయాంశంగా మారిన అంశం - బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ. అధికారాన్ని కోల్పోయిన తర్వాత కూడా పెద్ద ఎత్తున బహిరంగ సభను నిర్వహించేందుకు సిద్ధమవుతున్న కారు పార్టీ, మరోసారి రాష్ట్రవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తోంది.

### సభలలో దిట్ట - బీఆర్ఎస్

ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు భారీ సభల నిర్వహణలో అనుభవం ఉన్న బీఆర్ఎస్.. ఇప్పుడూ అదే శైలిలో 25 ఏళ్ల రజతోత్సవాన్ని జరపాలని తలపోతోంది. ఉద్యమ కాలం నుంచీ బలంగా ఉన్న కరీంనగర్, వరంగల్ జిల్లాల సెంటిమెంట్‌ను మరోసారి నమ్ముకున్న ఈ పార్టీ, ఆ ప్రాంతాల మధ్యలోని ఎల్కతుర్తి వద్ద సభకు ఏర్పాట్లు మొదలుపెట్టింది.

### రాజకీయ అంచనాలకు వేడి

ఈ సారి సభ వెనక కేవలం పార్టీ ఆవిర్భావ వేడుకలే కాకుండా, భవిష్యత్తు రాజకీయ ప్రణాళికలకు నాంది అనే టాక్ వినిపిస్తోంది. ఇటీవల ఎన్నికల్లో ఎదురైన పరాజయాల అనంతరం పార్టీ శ్రేణుల్లో ఉన్న నిరుత్సాహాన్ని తొలగించేందుకు ఈ సభను పెద్దగా నిర్వహించాలనే ధోరణి కనిపిస్తోంది.

### కేసీఆర్ ప్రసంగంపై ఉత్కంఠ

బహిరంగంగా కొన్ని నెలలుగా కనిపించని అధినేత కేసీఆర్, ఏప్రిల్ 27న జరిగే సభలో ఏమి ప్రసంగిస్తారు పార్టీ భవిష్యత్ దిశను ఎలా నిర్దేశిస్తారు? అనే ఆసక్తి కార్యకర్తలతో పాటు ప్రత్యర్థులకూ నెలకొంది. నూతన శక్తిని చేకూర్చే ప్రసంగంగా ఉండొచ్చన్న అంచనాలు ఉన్నాయి.

2 లో

# భూభారతి చట్టం అమల్లోకి!

## రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా రేవంత్ ప్రభుత్వం ముందడుగు



తెలంగాణలో భూ సమస్యలపై పెద్దగా చర్చ జరిగే సమయంలో, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ఇప్పుడు అధికారికంగా అమల్లోకి వచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్ శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో సీఎం భూభారతి పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా 566 రైతు వేదికల ద్వారా లైవ్ టెలికాస్ట్ చేశారు.

### ధరణి సమస్యలపై పరిష్కారం

భూసంబంధిత వ్యవహారాల్లో స్పష్టత లేక రైతులు ఏడాది నుంచీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గత ప్రభుత్వ ధరణి విధానం రైతులకు భారం అయ్యిందని సీఎం విమర్శించారు. “ఇప్పుడు తీసుకొచ్చిన భూభారతి చట్టం ప్రజలకు, రైతులకు అనుకూలంగా ఉంటుంది. ఇది రాజకీయ చట్టం కాదు, ప్రజల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన చట్టం” అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

### కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు


రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించిన సీఎం– భూభారతి చట్టాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని, ప్రతి మండలంలో రైతులతో సమావేశాలు జరిపి సమస్యలు వివరించాలన్నారు. మొదటగా నారాయణపేట, ఖమ్మం, కామారెడ్డి, ములుగు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

2 లో



# ఎందుకంత ప్రేమ?

## ఇద్దరేనా.. ఇంకా ఉన్నారా?




కేబినెట్ విస్తరణ తెలంగాణ కాంగ్రెస్‌లో కాక రేపుతోంది. మంత్రి పదవులపై లుకలుకలు మొదలయ్యాయి. మాకంటే మాకంటూ కేబినెట్ బెర్త్ కోసం కర్చీఫ్ వేస్తున్నారు ప్రముఖులంతా. ఉగాదికే జాబితా వస్తుందనుకుంటే.. అది కాస్తా ఆలస్యం అవుతుండటంతో రచ్చ రాజుకుంటోంది. ఆ ఉక్కబోత భరించలేక ఆశావహులు ఒక్కొక్కరిగా నోరు జారుతున్నారు. బహిరంగంగానే బయటపడుతున్నారు. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. మాజీ మంత్రి జానారెడ్డిని టార్గెట్ చేయగా.. లేటెస్ట్‌గా ప్రేమ్ సాగర్ రావు.. ఓ కుటుంబాన్ని కార్నర్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌లో కలకలం రేపారు.

2 లో

# పాపం చిన్నారులు..

-కారులో ఆడుకుంటుండగా డోర్లు లాక్..

-చివరికి విగతజీవులుగా..!




రంగారెడ్డి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. జిల్లాలోని చేవెళ్ల మండలం దామరగిద్దలో కారులో ఆడుకుంటుండగా.. కారు డోర్ లాక్ పడడంతో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృతిచెందారు. దీంతో దామరగిద్ద గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# నగరం నడిబొడ్డున తెగిపడ్డ విద్యుత్ హైటెన్షన్ వైరు..


## తృటిలో తప్పిన భారీ ప్రమాదం..!

హైదరాబాద్ నగరం నడి రోడ్డుపై విద్యుత్ హైటెన్షన్ వైరు తెగిపడి పెద్ద ప్రమాదమే తప్పింది. మహానగరంలో సాయంత్రం వేళలో వర్షాభావ పరిస్థితుల కారణంగా ఈదురుగాలులు వీచాయి. ఈ గాలులకు విద్యుత్ హైటెన్షన్ వైరు తెగిపడి.. ఆ మార్గంలో వెళ్తున్న వాహనదారుడికి ప్రమాదం తప్పింది. కాస్త తేడా వచ్చినా వ్యక్తి ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడేది. వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పెను ప్రమాదం తప్పింది.



2 లో

# రానున్న మూడు రోజులు వర్షాలు..




గత నెల రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాలో ఎండలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా మార్చి నెలలో భారీ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. భారీ ఎండల కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు అల్లాడిపోయారు.

2 లో

# నేటిమాట

“భవిష్యత్తు మన చర్యలపై ఆధారపడి ఉంటుంది, మాటలపై కాదు.”



: మహాత్మా గాంధీ

# మోదీజీ.. తెలిసే మాట్లాడుతున్నారా?



ప్రభుత్వం క్లియర్‌గా చెబుతోంది. అవి అటవీ భూములు కావని. అక్కడ అసలు అడవే లేదని. సర్కారు స్థలం నిరుపయోగంగా ఉండటంతో చెట్లు మొలిచాయని. అయినా, 400 ఎకరాల కంచె గచ్చిబౌలి భూములపై బీజేపీ తప్పుడు ప్రచారం మాత్రం ఆగట్లేదు. ఈసారి ఏకంగా ప్రధాని మోదీనే విమర్శలు స్టార్ట్ చేశారు. తెలంగాణ బీజేపీ నేతలు చెప్పిన సమాచారం నిజమనుకున్నారో ఏమో.. ఎలాంటి క్రాస్ చెక్ లేకుండానే.. విమర్శలు సంధించారు. ప్రధాని స్థాయిలో ఉన్న నాయకుడు గచ్చిబౌలి ల్యాండ్స్‌పై అసంబద్ధ వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్ పార్టీ కస్సుమంటోంది. మోదీకి స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తోంది.

### అడవుల్లో బుల్డోజర్లా?

హరియాణాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాట్ కామెంట్స్ చేశారు. తెలంగాణ సర్కార్ విధానాలు, కంచె గచ్చిబౌలీ భూములపై ఆయన స్పందించారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందంటూ హాట్ కామెంట్స్ చేశారు మోడీ.

2 లో

# వేర్ ఈజ్ దళిత ముఖ్యమంత్రి..?



2 లో

అంబేద్కర్ జయంతి సందర్భంగా కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు. కాంగ్రెస్ హయాంలో దళితులకు అన్యాయం జరుగుతోందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్లు ఇచ్చిందని వాటి సంగతి ఏమైందని ప్రశ్నించారాయన. దళిత బంధు కింద రూ. 12 లక్షలు ఇస్తామని చెప్పారని, ఇప్పటికైనా ఇస్తారా అని అడిగారు కేటీఆర్.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభపై ఉత్కంఠ!

## ఉద్యమ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురుతుందా?

మొదటి పేజీ తరువాయి



**భారీ ఏర్పాట్లు -భారీ అంచనాలు**

ఎల్కతుర్తి శివారులోని 1,213 ఎకరాల్లో జరగనున్న ఈ సభలో 159 ఎకరాల్లో సభా ప్రాంగణం సిద్ధం చేస్తుండగా, మిగతా ప్రాంతాల్లో పార్కింగ్, భోజనసదుపాయాలు, విశ్రాంతి ప్రాంతాలుగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా కార్యకర్తలను తరలించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

**వేదికపై సెంటిమెంట్ - భవిష్యత్తుపై ఆశ**

వరంగల్ – కరీంనగర్ మధ్య ప్రాంతం అనేది బీఆర్ఎస్‌కు ఎంతో ప్రత్యేకం. ఉద్యమ కాలంలో అక్కడి నుంచే పలు కీలక ప్రకటనలు వెలువడిన నేపథ్యంలో, మరోసారి అక్కడే సభ ఏర్పాటు చేయడమూ కీలక సంకేతంగా భావిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఈ సభ పార్టీకి ఎనర్జీ ఇస్తుందన్న నమ్మకంతో ఉన్నారు నేతలు.
ఈ సభ కేవలం పార్టీ వేడుక కాదు – పునర్జన్మకు శ్రీకారం అని భావిస్తున్న బీఆర్ఎస్‌కు, ఈ వేదిక ఎలా ఫలితానిస్తుందో చూడాలి!

# తెలంగాణ విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## వేసవి సెలవులను ప్రకటించిన ప్రభుత్వం!


ఇక తెలంగాణలో విద్యార్థులకు సమ్మర్ హాలిడేస్ రానున్నాయి. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న విద్యార్థులకు సెలవులు రానే వస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో ఎండా కాలం సెలవుల్లో ఎంజాయ్ చేయనున్నారు విద్యార్థులు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు 2025 వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. విద్యా సంవత్సరం ముగియడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ వేసవి సెలవుల్లో టూర్లు వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటారు.
తెలంగాణ విద్యా శాఖ జారీ చేసిన విద్యా క్యాలెండర్ ప్రకారం.. తెలంగాణలోని పాఠశాలలకు వేసవి సెలవులు ఏప్రిల్ 24, 2025 నుండి ప్రారంభమవుతున్నట్లు తెలంగాణ విద్యాశాఖ ప్రకటించింది. ఇక పాఠశాలలు జూన్ 12, 2025న తిరిగి తెరుచుకుంటాయని తెలిపింది. దీని వలన పాఠశాల విద్యార్థులకు 46 రోజుల వేసవి సెలవులు లభిస్తాయి.
విద్యా సంవత్సరం క్యాలెండర్ ప్రకారమే షెడ్యూల్‌ను ఖరారు చేసినట్లు వెల్లడించింది. కాగా వేసవి సెలవులపై రకరకాల ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ ఈ ప్రకటన జారీ చేసింది. ఏప్రిల్ 23 లోపు పరీక్షలు పూర్తవ్వనున్న నేపథ్యంలో అదే రోజు పరీక్షా ఫలితాలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏప్రిల్ 24 నుంచే వేసవి సెలవులు ప్రకటించింది.

### కళాశాల వేసవి సెలవులు:

తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జూనియర్ కాలేజీలకు వేసవి సెలవుల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. అధికారిక విడుదల ప్రకారం, తెలంగాణ అంతటా ఇంటర్మీడియట్ కళాశాలలు మార్చి 31 నుండి జూన్ 1, 2025 వరకు వేసవి సెలవులు కొనసాగుతాయని, జూన్ 2న కాలేజీని తిరిగి తెరుచుకుంటాయని తెలిపింది.

# ఏపీ కేబినెట్ సమావేశం..

## చర్చకు రానున్న అమరావతి ఫేజ్ 2!




మొదటి పేజీ తరువాయి

ఇటు పాలనతో పాటు అటు రాజధాని అమరావతి నిర్మాణంపై కూడా వేగం పెంచింది కూటమి ప్రభుత్వం. అమరావతి సహా ఏపీ అభివృద్ధి అంశాలపై ప్రధానంగా చర్చించేందుకు ఏపీ మంత్రివర్గం మరోసారి సమావేశం కానుంది. మంగళవారం(ఏప్రిల్ 15) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఉదయం 11 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదం తెలపనుంది మంత్రివర్గం.
అమరావతి రాజధాని నిర్మాణంలో ఫేజ్ 2 భూసేకరణపై చర్చించి కీలక నిర్ణయం తీసుకోనుంది కేబినెట్. అలాగే సీఆర్డీయే 46వ అథారిటీలో ఆమోదించిన అంశాలన్నింటికీ ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. రాజధాని అమరావతి నిర్మాణం కోసం సీఆర్డీయే కమిషనర్ నిధులు సమీకరించుకునే అంశంపై మంత్రులు చర్చించనున్నారు. అనంతరం నిధుల సమీకరణకు క్యాబినెట్ అనుమతి ఇవ్వనుంది. అలాగే ఉండవల్లి, పెనుమాక రైతుల జరీబు భూములకు రిటర్నబుల్ ప్లాట్లు ఇచ్చే అంశంపై సీఆర్డీయే అథారిటీ తీసుకున్న నిర్ణయానికి క్యాబినెట్లో అనుమతి లభించనుంది.
మరోవైపు ఆంధ్రప్రదేశ్ నూతన అసెంబ్లీ, హైకోర్ట్ భవనాల టెండర్లకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన అంశాలకు సైతం క్యాబినెట్‌లో గ్రీన్ సిగ్నల్ పడనుంది. కొత్తగా రూ.30,667 కోట్ల పెట్టుబడులు.. 32,133 ఉద్యోగాలు కల్పించే ప్రతిపాదనలకూ ఆమోదముద్ర వేయనున్నారు మంత్రులు. అలాగే రాజధానిలో ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు చేసే అంశంపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు.

# నగరం నడిబొడ్డున తెగిపడ్డ విద్యుత్ హైటెన్షన్ వైరు..

## తృటిలో తప్పిన భారీ ప్రమాదం..!

మొదటి పేజీ తరువాయి



పైగా నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలకు తీగలు వేలాడుతూ అలాగే వదిలేసి ఉండడం కూడా ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఎక్కువగానే ఉంది.
హైదరాబాద్ నగరంలోని చాదర్‌ఘాట్ చిన్న బ్రిడ్జి రోడ్డుపై సోమవారం(ఏప్రిల్ 14) సాయంత్రం విద్యుత్ హైటెన్షన్ వైరు తెగిపడింది. భారీ స్థాయిలో వీచిన ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగినపడినట్లు తెలుస్తోంది. సరిగ్గా అదే సమయంలో అటుగా వెళ్తున్న ఓ వాహనదారుడికి తృటిలో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. కాస్త ఏమరుపాటుగా ఉన్నా జరగరాని నష్టం జరిగిపోయేదని స్థానికులు చెబుతున్నారు. ఉన్నట్లుండి విద్యుత్ తీగలు తెగిపడడంతో అప్రమత్తమైన వాహనదారులు జాగ్రత్తపడ్డారు. దీంతో రోడ్డుపై వెళ్తున్న వాహనాలు ఎక్కడికక్కడ నిలిచి ఆ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తద్వారా వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.
నగరంలోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. ఈ క్రమంలోనే వీచిన గాలులకు చాదర్‌ఘాట్ చిన్న బ్రిడ్జి రోడ్డుపై విద్యుత్ హైటెన్షన్ వైరు తెగిపడి చాలా సేపు ఆ ప్రాంతంలో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. స్పందించిన ట్రాఫిక్ అధికారులు, విద్యుత్ సిబ్బంది సాయంతో తెగిపడిన విద్యుత్ హైటెన్షన్ వైరును పునరుద్ధరించి, రాకపోకలను కొనసాగించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.

# ఎందుకంత ప్రేమ? ఇద్దరేనా.. ఇంకా ఉన్నారా?

**ప్రేమ్ సాగర్ టార్గెట్ ఎవరు?**

మంత్రి పదవిని అడ్డుకుంటూ.. తన గొంతు కోసేందుకు ఓ కుటుంబం ప్రయత్నిస్తోందంటూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. గొంతు కోస్తే ఊరుకోబోనని.. కుటిల యత్నాలను తిప్పికొడతానని హెచ్చరించారు. పార్టీని కష్టకాలంలో కాపాడిన వారికి అవకాశాలు కల్పించాలని.. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేయవద్దన్నారు. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడుగుతున్నారంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ప్రేమ్ సాగర్ రావు టార్గెట్ చేసింది ఎవరిననే చర్చ జరుగుతోంది తెలంగాణలో.

### రావు గారి మాటలకు అర్థాలే వేరులే!

రాజగోపాల్‌రెడ్డి గురించే ప్రేమ్‌సాగర్ అలా అన్నారని కొందరు అంటున్నా.. అది కరెక్ట్ కాదని తెలుస్తోంది. ఆయన మాట్లాడింది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల గురించేనని చెబుతున్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామినే తన మంత్రి పదవికి చెక్ పెడుతున్నారనేది ప్రేమ్ సాగర్ వ్యాఖ్యల అంతరార్థం అంటున్నారు. వివేక్‌తో పాటు కుటుంబంలో ఆయన సోదరుడు వినోద్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నారు. కొడుకు వంశీ.. ఎంపీగా కొనసాగుతున్నారు. వివేక్ గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. ఆ తర్వాత బీజేపీకి మారారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారు. అందుకే ఆయన్ను టార్గెట్ చేస్తూ.. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడుగుతున్నారంటూ కామెంట్స్ చేశారు. ఉమ్మడి జిల్లా కోటాలో కేబినెట్ రేసులో ప్రేమ్ సాగర్‌కు వివేక్ నుంచి పోటీ ఉంది. ఆ ఫ్యామిలీ గుత్తాధిపత్యం కోసమే.. తన కేబినెట్ బెర్త్ కన్ఫామ్ కాకుండా అడ్డుకుంటున్నారనేది ప్రేమ్ సాగర్ రావు అక్కసుగా తెలుస్తోంది.
ఆలస్యం చేస్తే ఇట్టానే ఉంటాదా?
పెద్దలు జానారెడ్డిని రాజగోపాల్‌రెడ్డి టార్గెట్ చేసిన మరుసటి రోజే ప్రేమ్ సాగర్ రావు సైతం బహిరంగ ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీలో కాస్త కుదుపు వచ్చినట్టైంది. కేబినెట్ విస్తరణ లేట్ అవుతున్నా కొద్దీ.. ఇలాంటి పరిస్థితులే తలెత్తుతాయని.. అందుకే వీలైనంత తొందరగా ఆ పని పూర్తి చేయాలని అధిష్టానానికి మెసేజ్‌లు వెళ్తున్నాయట. నల్గొండలో రాజగోపాల్‌రెడ్డి బలమైన నాయకుడు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ్ సాగర్ రావు తిరుగులేని నేత. వారికి మంత్రి పదవులు ఇవ్వడంపై పార్టీ పెద్దలెవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. జానారెడ్డి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయన కుమారుడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ఈయన్ను అడ్డుకోవడం అనేది టీ కప్పులో తుఫాను లాంటి వివాదమే తప్ప అంత పెద్దగా చూడాల్సిన అవసరం లేదని అంటున్నారు.

### ఇద్దరేనా? ఇంకా ఉన్నారా?

ఆదిలాబాద్‌లో మాత్రం ప్రాబ్లమ్ కాస్త సీరియస్ గానే ఉన్నట్టుంది. ప్రేమ్ సాగర్ రావు ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా ఉన్నారు. ఆయన్ను సంతృప్తి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. ఏదైనా అసంతృప్తి ఉంటే పార్టీ అంతర్గత వేదికల్లో పంచుకోవాలి కానీ.. ఇలా బహిరంగా మాట్లాడి.. అధిష్టానాన్ని బ్లాక్ మెయిల్ చేయడం కరెక్ట్ కాకపోవచ్చని చెబుతున్నారు. ఇప్పటికైతే ఇద్దరు. మరో రెబల్ వాయిస్ వినిపించకూడదంటే.. సాధ్యమైనంత త్వరగా ఆ కేబినెట్ విస్తరణ అనేది ఏదైతో ఉందో.. దాన్ని కంప్లీట్ చేస్తే సరి. లేదంటే ఇలానే ఉంటుంది మరి.

# రాజ్యాంగాన్ని కాలరాసిన ఎమర్జెన్సీ

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అధికారంలో ఉండాలనే దుర్బుద్ధితో ప్రజాస్వామిక హక్కులను కాలరాయాలని కుట్ర చేసినా రాజ్యాంగం చెక్కు చెదరలేదంటే అది అంబేద్కర్ గొప్పతనం అని కొనియాడారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరుగుతారని, కానీ ఆయన అందులోని ఒక్క పేజీని చదివిన దాఖలాలు లేవని విమర్శించారు.

# భూభారతి చట్టం అమల్లోకి!

## రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా రేవంత్ ప్రభుత్వం ముందడుగు

మొదటి పేజీ తరువాయి

### ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై కూడా సీఎం కీలక సూచనలు చేశారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల కేటాయింపును ప్రకటించారు. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగాలని, అనర్హులందరిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులను నియమించనున్నారు.

### తాగునీటి సమస్యలపై అప్రమత్తత

వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా కలెక్టర్లు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైన చోట నూతన పైపులైన్లు, మోటార్లు, బోర్ల మరమ్మతులకు ఇప్పటికే నిధులు విడుదల చేశామని తెలిపారు. ట్రైబల్ ప్రాంతాల్లో మరింత జాగ్రత్త వహించాలని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, తదితరులు పాల్గొన్నారు.



# వేర్ ఈజ్ దళిత ముఖ్యమంత్రి..?

మొదటి పేజీ తరువాయి

సొంత ఇంటి నిర్మాణం కోసం ఆరు లక్షల రూపాయలు దళితులకు ఇస్తామనే హామీ కూడా ఇచ్చారని, అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పారని, కాంట్రాక్టుల్లో గిరిజనులకు, దళితులకు 28శాతం వాటా ఇస్తామని చెప్పారని.. వాటి సంగతేమైందని ప్రశ్నించారు. విద్యాజ్యోతి పథకం కింద దళితులకు ఇస్తామని చెప్పిన ఆర్థిక ప్రోత్సాహకాలు ఎక్కడికి పోయాయన్నారు. కేటీఆర్ ప్రశ్నలు వినడానికి బాగానే ఉన్నా.. ఆ ప్రశ్నలు అడిగే అర్హత అసలు కేటీఆర్ కి లేదని అంటున్నారు కాంగ్రెస్ నేతలు.

### దళిత ముఖ్యమంత్రి ఎక్కడ..?

తెలంగాణ ఏర్పడితే దళితుడిని తొలి ముఖ్యమంత్రిగా చేస్తామని ఆనాడు కేసీఆర్ గొప్పగా చెప్పిన మాటలు అందరికీ గుర్తుండే ఉంటాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకు కేసీఆర్ కానీ, ఆ పార్టీ నేతలు కానీ ఆ వ్యాఖ్యల గురించి ప్రస్తావిస్తే నీళ్లు నములుతారు. అసలు కేసీఆర్ తానెప్పుడూ దళిత ముఖ్యమంత్రి గురించి మాట్లాడలేదనే కవర్ చేసుకునే ప్రయత్నాలు చేస్తుంటారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. దళిత ముఖ్యమంత్రి గురించి ముందు కేసీఆర్ ని నిలదీసిన తర్వాతే కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని అంటున్నారు ఆ పార్టీ నేతలు. ఉప ఎన్నికల సందర్భంగా కేవలం ఎన్నికల హామీగానే దళితబంధుని కేసీఆర్ ప్రకటించారని, ఆ తర్వాత అన్ని నియోజకవర్గాల్లో అమలు చేస్తామని చెప్పి ఎన్నికల వరకు కాలం గడిపారని గుర్తు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. దళితబంధు విషయంలో ఎన్నో రాజకీయాలు జరిగాయని, దళితులను లబ్ధిదారులుగా గుర్తించే విషయంలో కూడా అన్యాయం జరిగిందని ఆరోపించారు. దళితబంధుతో నిజమైన పేద దళితులెవరికీ న్యాయం జరగలేదని, ఆ పేరుతో కేవలం ఎన్నికల డ్రామా నడిచిందని అంటున్నారు. దళితబంధు గురించి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం హాస్యాస్పదం అంటున్నారు.
దళితులకు మంత్రి పదవులు ఇచ్చినా పెత్తనం మాత్రం కేసీఆర్, ఆయన కుటుంబానిదే ఉండేదని.. కాంగ్రెస్ హయాంలో దళిత నాయకుడికి ఉప ముఖ్యమంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేస్తున్నారు హస్తం పార్టీ నేతలు. బీఆర్ఎస్ హయాంలో దళితులకు ఎన్నో అవమానాలు జరిగాయని, కేవలం వారిని ఓటుబ్యాంకు రాజకీయాలకోసమే వాడుకున్నారని ఆరోపిస్తున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఒక దళిత నాయకుడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీకి ఒక దళితుడిని అధ్యక్షుడిగా చేయగలరా అని సూటిగా ప్రశ్నిస్తున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా దళితుల గురించి మాట్లాడి, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలని చూడటం కేటీఆర్ కే చెల్లిందని, ఇకనైనా ఇలాంటి ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు కాంగ్రెస్ నేతలు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులతో సహా అన్ని వర్గాల్లోని పేదలకు మేలు చేకూర్చే పథకాలు అమలు చేస్తోందని, దళితులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని అంటున్నారు ఆ పార్టీ నేతలు.

# పార్క్ హయాత్ హోటల్‌లో అగ్ని ప్రమాదం..

**భారీగా ఎగిసిపడుతున్న మంటలు!**

హైదరాబాద్ లో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. హోటల్ మొదటి అంతస్తు నుంచి భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. హోటల్ నుంచి భారీగా పొగ వెలువడడంతో.. పరిసర ప్రాంతాల్లో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. హోటల్ సిబ్బంది సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించిన మంటలను పూర్తిగా అదుపు చేశారు. కాగా ప్రమాదంలో ఎంతమేరకు ఆస్తినష్టం జరిగిందనే దానిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# రానున్న మూడు రోజులు వర్షాలు..

మొదటి పేజీ తరువాయి

బయటకు వస్తే భారీ ఉష్ణోగ్రతలు.. ఇంట్లో ఉంటే ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అయితే ఏప్రిల్ నెలలో మాత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలతో పాటు పలు చోట్ల వర్షాలు దంచికొడుతున్నాయి.
గత మూడు వారాలు చూసుకుంటే.. 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయంటే ఎండలు ఏ రేంజ్ లో కొడుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. మూములుగా మే నెలలో ఎండలు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయి. మార్చి మాసంలోనే ఎండలు మే నెలను తలపించాయి. ఏప్రిల్ నెలలో మాత్రం పలు చోట్ల ఎండలతో పాటు వర్షాలు కొడుతున్నాయి. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో గత రెండు, మూడు రోజుల నుంచి చాలా చోట్ల 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. కొన్ని చోట్ల అయితే 42 నుంచి 43 డిగ్రీల ఉష్ణోగ్రతలు కూడా నమోదు అయ్యాయి. దీంతో ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారు. ఏప్రిల్, మే నెలల్లో దంచి కొట్టాల్సిన ఎండలు.. ఇప్పుడే చుక్కలు చూపిస్తున్నాయి. అయితే ఈ సమయంలోనే హైదరాబాద్ వాతావరణ శాఖ చల్లటి కబురు చెప్పింది.
తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని చోట్ల గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వివరించింది. అయితే, మరోవైపు పగటి ఉష్ణోగ్రతలు కూడా రానున్న మూడు రోజుల పాటు మధ్యాహ్న సమయంలో ఉష్ణోగ్రతలు పెరుగనున్నాయని.. రెండు నుంచి మూడు డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# మోదీజీ.. తెలిసే మాట్లాడుతున్నారా?

మొదటి పేజీ తరువాయి

### కళ్లుండి చూడలేని మోదీ..


కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై మోడీ విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు కాంగ్రెస్ నాయకులు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అసమర్థతను కప్పి పుచ్చుకునేందుకే ఈ కొత్త డ్రామా ఆడుతున్నారని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని చూడలేని ధృతరాష్ట్రుడు మోడీ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు హస్తం నేతలు.

### చెట్లు నరకడంలో మోదీయే ముందు..

గత పదేళ్లలో కొన్ని లక్షల చెట్లను మోడీ ప్రభుత్వం నరికేసిందని తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. అదానీ, అంబానీ కోసం డీ ఫారెస్ట్ చేసిన ఘన చరిత్ర మీదంటూ టీపీసీసీ తీవ్ర స్థాయిలో మండిపడింది. చెట్ల గురించే కాదు.. ఈ ఏడాది కాలంలో తెలంగాణలో జరిగిన అభివృద్ధి గురించి కూడా ప్రధాని మోడీ మాట్లాడాలని సూచించారు కాంగ్రెస్ లీడర్లు.

### మోదీకి భట్టి కౌంటర్

ప్రధాని మోడీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణపై మోడీ అలా ఎందుకు మాట్లాడారో తెలియదని.. తెలంగాణలో ఎక్కడా అడవులను నరకలేదన్నారు. తెలంగాణలో ఎక్కడా జంతువులను చంపలేదని.. అడవులను పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అది కోర్టు పరిధిలో ఉన్న అంశం కాబట్టి.. వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామన్నారు భట్టి.



# పాపం చిన్నారులు..

## కారులో ఆడుకుంటుండగా డోర్లు లాక్.. చివరికి విగతజీవులుగా..!

మొదటి పేజీ తరువాయి

పోలీసులు వివరాల ప్రకారం.. రంగారెటడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరగిద్దకు చెందిన తన్మయ శ్రీ(5), అభినయ శ్రీ (4) ఇద్దరు అక్కాచెల్లెళ్లు. ఈ రోజు ఇంటి ముందు ఉన్న కారులో ఆడుకుంటుండగా.. ఆకస్మాత్తుగా డోర్లు లాక్ అయిపోయాయి. ఇద్దరు చిన్నారులు కారులో ఇరుక్కుపోయిన విషయాన్ని కుటుంబ సభ్యులు గమనించలేదు. ఇద్దరు అక్కాచెల్లెళ్లు కారులో నుంచి బయటకు రావడానికి ప్రయత్నించారు. ప్రాణాలను కాపాడుకునేందుకు శ్రమించారు. కానీ ఫలితం లేకపోయింది. చివరకు కారులో ఊపిరి ఆడక ఇద్దరు చిన్నారులు మృతిచెందారు.
కాగా, తమ ఇద్దరు చిన్నారులు కనిపించడం లేదని తల్లిదండ్రులు వెతకడం మొదలు పెట్టారు. ఇంతలోనే కారు డోర్లు ఓపెన్ చేయగా.. అప్పటికే ఇద్దరు చిన్నారులు విగతజీవులుగా కనిపించారు. కారులో మృతిచెంది ఉన్న ఇద్దరు చిన్నారులను చూసి పేరెంట్స్ తల్లడిల్లిపోయారు. కన్నీరుమున్నీరుగా విలపించారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అసలు కారు డోర్లు ఎలా లాక్ అయ్యాయి..? ఎవరైనా కావాలనే చేశారా..? అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## ధర్మేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు దూదిమెట్ల బాలరాజ్.వై.సతీష్ రెడ్డి





మోత్కూరు 14ఏప్రిల్ (క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని దాచార గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరు ధర్మారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని పిచ్చమ్మ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా గాదరి కిషోర్ కుమార్ మాజీ కార్పొరేషన్ ఛైర్మన్లు డా దూదిమెట్ల బాలరాజు యాదవ్ టీఎస్ రెడ్కో మాజీ ఛైర్మన్ వై.సతీష్ రెడ్డి.చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి. డి.బి.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ దూదిమెట్ల రాజేశ్వరి. మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ మోత్కూర్ బీఆర్ఎస్ నాయకులు.జంగా శ్రీను. కొండా సోమల్లు. గజ్జి మల్లేష్. దాసరి తిరుమలేష్ గనగాని రాజేష్.పబ్బు ప్రవీణ్ జంగా శివ జిట్టసాయి.దాసరి నవీన్ పోయిన్నబోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమలేసిన రామకృష్ణ



పరకాల,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతి పురస్కరించుకొని పరకాల బస్టాండ్ మరియు బస్సు డిపోలో ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ ఛైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ గారు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం పరకాల ఆర్టీసీ బస్టాండ్ డిపోలో పనిచేస్తున్న స్లీపర్ మహిళకు తన చేతుల మీదుగా చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ కొన్ని వర్గాలకే కాదు అన్ని వర్గాలకు అందరివాడే రాజ్యాంగాన్ని రాశారు, రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాల వారికి స్వేచ్ఛ, సమానత్వం కలుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పరకాల ఆర్టీసీ డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ ప్రెసిడెంట్ ఎల్ గోవర్ధన్ నాయక్, సెక్రటరీ ఈ ఆర్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ రవీందర్, ట్రెజరర్ శ్రీమతి ఎమ్ సునీత, పరకాల డిపో MF శ్రీమతి రాజశ్రీ, STI కృష్ణకుమారి, కుంకుమేశ్వర్ ఆలయ కమిటీ ఛైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, సమన్వయ కమిటీ సభ్యులు పంచగిరి జయ హరి ప్రసాద్, ఎండి రంజాన్ అలీ, బండి శ్రీధర్, బండారి కృష్ణ, పోరండ్ల వేణు, పబ్బ శ్రీనివాస్, మునిగంటి విష్ణువర్ధన్, గడ్డం శివ, బొచ్చు కుమార్, ఏకు రవికుమార్, ఒంటేరు వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేముల మహేందర్ గౌడ్ ను ఆప్యాయంగా పలకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ

మొగుళ్లపల్లి,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మహేందర్ బాగున్నావా..బీసీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నావు అంటూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ను ఆప్యాయంగా పలకరించారు. సోమవారం హన్మకొండలోని రాంనగర్ లో గల కొండా మురళీ నివాసంలో వేముల మహేందర్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా తాను ఆరాధ్య దైవంగా భావించే కొండా మురళీ ఆప్యాయంగా పలకరించి..బీసీ ఉద్యమాలను ప్రోత్సహించడంతో మహేందర్ గౌడ్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా వేముల మహేందర్ గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ..అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి..ఆమోదింప చేసేందుకు కొండా మురళీ కృషి ఎనలేనిదన్నారు. బీసీల ముద్దుబిడ్డగా..పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కిరణంగా..పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న కొండా మురళీ కట్ట మైసమ్మ దీవెనలతో..ప్రజల ఆశీస్సులతో ప్రజా పాలనను కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం
### ఎంపి వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



జైపూర్,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం రోజున అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ తో కలిసి చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం స్త్రీలకు సమానమైన హక్కుల కల్పన కోసం బ్యాంకు వ్యవస్థ కోసం అంటరానితనం మొదలైన అంశాల మీద తన జీవితం మొత్తం పోరాటం చేశారని అన్నారు. బాబా సాహెబ్ బీహార్ అంబేద్కర్ స్ఫూర్తితో కాక వెంకటస్వామి ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి సంస్థను బలోపేతం చేయడానికి సింగరేణి కార్మికులకు పెన్షన్స్ సౌకర్యాన్ని తీసుకురావడం జరిగిందని తెలియజేశారు. స్థానిక నాయకులు తక్కువ టైం లోనే అందరూ కలిసి పనిచేసే విగ్రహావిష్కరణకు తనను పిలవడం జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నాతో పాటు మా కుమారుడితో కలిసి విగ్రహావిష్కరణ చేయడం చాలా



ఆనందంగా ఉంది అని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి గత పది సంవత్సరాల కాలం నుండి భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని దానిని ప్రతి ఒక్కరం అడ్డుకోవాలని తెలియజేశారు ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులను అందరిని అభినందించారు ముందు ముందు కూడా అందరూ కలిసి ఉండి మండలాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల మండల జిల్లా నాయకులు అంబేద్కర్ కమిటీ సభ్యులు అంబేద్కర్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## పదోన్నతి పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం



వాంకిడి, 14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పదోన్నతి పొందిన వాంకిడి మండలానికి చెందిన ఇద్దరు పోలీసు అధికారులకు అంబేద్కర్ జయంతి సందర్భంగా బుద్ధ విహార్ లో ఘనంగా సన్మానించడం జరిగింది. వాంకిడి పోలీస్ స్టేషన్లో ఎఎస్ఐ గా విధులు నిర్వహించిన జాడి శ్యామ్ రావు ఇటీవల ఎస్ ఐ గా పదోన్నతి పొందగా ఇదే మండలంలోని సరాండి గ్రామానికి చెందిన దుర్గం తిరుపతి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్ గా పద్ధతి పొందగా వీరిని భారతీయ బౌద్ద మహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ జాడి శ్యామ్ రావు విధి నిర్వహణలో ఎంతో ఓర్పుతో వ్యవహరించే వారని ప్రజల మన్ననల తోపాటు ఉన్నత అధికారుల మెప్పు పొందడం వల్ల ఉన్నంత స్థితికి చేరుకున్నారని ,అలాగే దుర్గం తిరుపతి కూడా తన విధి ధర్మాన్ని చక్కగా నిర్వర్తించడం వల్ల ఈ రోజు పదోన్నతి పొందారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు వొంద్రే గోపినాథ్,బౌద్ధ సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, అంబేద్కర్ సంఘం కోశాధికారి ఉప్రే విజయ్, ఎస్ ఎస్ డి బాధ్యులు దుర్గం సందీప్,నాయకులు రోషన్ ఉప్రే,అరుణ్ ప్రసాద్, ఉప్రే,బల్వంత్, దుర్గ మనోజ్, నాగ్సేన్, నూతన్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మోత్కూరు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు



మోత్కూర్ 14ఏప్రిల్ (క్రాంతి న్యూస్):అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మోత్కూరు మండలం దాచారం, దత్తప్పగూడెం, పాలడుగు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహంనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టులతో కలిసి, 1954 ఉప ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థిని పెట్టి అంబేద్కర్‌ను ఓడించిన కాంగ్రెస్ పార్టీ,


అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి గారికి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోంది.భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము రాష్ట్రపతి చేసింది. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసింది. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించింది. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, మండల ఎస్సీ మోర్చా కొంపెల్లి గణేష్, మాజీ అధ్యక్షులు దీటి సందీప్, సీనియర్ నాయకులు ఆదం రామ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, చింతల నర్సిరెడ్డి, మండల నాయకులు భూత అద్యక్షులు మాజీ ప్రధాన కార్యదర్శి నార్సింగ్ మహేష్, గుంటి సతీష్, నాయనీ ఉపేందర్.కడెం కిరణ్ ,బండారి నరేష్, పోతార బోయిన నరసింహ, గుణగంటి అలంధర్, ఆళ్ల శివప్రసాద్, సుతార వెంకన్న, వల్లపు మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

మోత్కూర్ 14ఏప్రిల్(క్రాంతి న్యూస్):ప్రపంచ మేధావి డా. బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి సందర్భంగా మోత్కూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఆధ్వర్యంలో ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించిన మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిప్పలపల్లి మహేంద్ర నాథ్, ఎస్సి,ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు కృష్ణ, కూరెళ్ల యాక్కస్వామి, గుమ్మిడెల్లి వెంకన్న, కూరెళ్ళ ఎల్లయ్య,మాల మహానాడు రాష్ట్ర నాయకులు బోడ బాబూ రావు, విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ ముదిరాజ్, కూరెళ్ళ పరమేశ్, బిఎస్పి సీనియర్ నాయకులు కొంగరి బాలరాజు,108 యూనియన్ అశోసియేషన్ ప్రెసిడెంట్ జిల్లా అధ్యక్షులు తొంట భాస్కర్, %ఎతీజూం్ం% జిల్లా నాయకులు చెడిపెల్లి రఘుపతి, %తీఎజూ% డాక్టర్స్ జిల్లా అధ్యక్షులు కొక బిక్షం, బీసీ సంఘం నాయకులు మొరిగాల శ్రీను చేతరాశి వెంకన్న, జంగ శివ, పబ్బు ప్రవీణ్, విద్య సాగర్, రాజేష్ దళిత సంఘాల నాయకులు మర్రి ఆనందం, జంగ సైదులు, గుంటి దేవా, జిట్ట సాయి కుమార్, దాసరి నరేష్, దాసరి నవీన్ కుమార్, పొన్నెబోయిన మచ్చగిరి, కూరెళ్ళ ఇంద్రశేఖర్, దాసరి నర్సింహ, నకిరేకంటి శ్రీను, కూరెళ్ళ రమేష్, కొమ్ము సైదులు, చుక్క అశోక్, బందేల శ్రీను, చుక్క వెంకన్న, సిరిపురం కర్ణాకర్, దాసరి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేయడం ఆనందకరం



గడిపెల్లి రాములు

మంథని,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): దివంగనేత, భారత స్వతంత్ర ఉద్యమ కారుడు, మాజీ ఎమ్మెల్యే గడిపెల్లి రాములు విగ్రహ ప్రతిష్టాపనకు తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ, వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గంగాపురి ప్రధాన కూడలిలో భూమి పూజా చేయడం చాలా ఆనందంగా ఉందని గడిపెల్లి రాములు తనయుడు, రిటైర్డ్ ఏసిపి గడిపల్లి రవీందర్ సోమవారం ఒక ప్రకటనలు తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. మా తండ్రి గడిపెల్లి రాములు సేవలు గుర్తించుకొని విగ్రహ ప్రతిష్టాపన చేయడం గొప్ప విషయమని, సమాజం కోసం, ఆయన ఎంతగానో పరితపించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మూడు సార్లుగా శాసనసభ్యులుగా సేవలందించారని తెలిపారు. మాజీ ప్రధాని పివి నరసింహారావుకు దగ్గర మిత్రుడుగా ఉంటూ ప్రజల మనిషిగా మా తండ్రి గడిపెల్లి రాములు సేవలందించారని ఆయన సేవలను గుర్తించినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలిపారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కుత్బుల్లాపూర్,14ఏప్రిల్(క్రాంతిన్యూస్): హక్కులు ఎవరో జాలీ, కరుణగా ఇచ్చేవి కావు పోరాడి సాధించుకోవాలని అని ప్రజలను చైతన్యపరిచిన చైతన్య స్ఫూర్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్.సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానమేనని చాటిన గొప్ప సామాజికవేత్త, రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ : కెపి.వివేకానంద్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ వంటి మౌలిక హక్కులతో ప్రజలంతా సమానమేనని చాటిన గొప్ప సామాజికవేత్త, రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ షెడ్‌లో సీఎం చంద్రబాబు..

## అధికారుల్లో టెన్షన్ ఎందుకు?



సీఎం చంద్రబాబు రూటు మార్చారా? అధికారులకు చెప్పినట్టుగా చెస్తున్నారా? 1994 సీఎంను చూస్తారని పదేపదే ఎందుకు చెబుతున్నారు? అధికారులకు ఇప్పుడిప్పుడే అర్థమవుతుందా? అమరావతిలో సీఎం చంద్రబాబు ఆకస్మిక పర్యటన వెనుక ఏం జరిగింది? ఎలాంటి సంకేతాలు ఇచ్చారు? ఇదే చర్చ అప్పుడే అధికారుల్లో మొదలైపోయింది.

సీఎం చంద్రబాబు అధికారులను పదేపదే హెచ్చరిస్తున్నారు. ఆకస్మిక పర్యటనలు మొదలుపెడతానని పదే పదే చెబుతున్నారు. మళ్లీ పాత ముఖ్యమంత్రిని త్వరలో చూస్తారని సమయం, సందర్భం వచ్చినప్పుడు వివరిస్తున్నారు. అయినా కొందరు అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడడంలేదు. రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో అప్పటి అధికారులకు ఈ విషయం బాగా అర్థమైంది కూడా.

సోమవారం ఉదయం అమరావతిలో సడన్‌గా పర్యటించారు సీఎం చంద్రబాబు. తాడికొండ ఎమ్మెల్యే శ్రవణ్‌కుమార్‌తో కొన్ని ప్రాంతాలను పరిశీలించారు. ఈ క్రమంలో పొన్నెకల్లులో చిన్న షాప్ దగ్గర ఆగారు. షాప్‌లో ఉన్న మహిళతో మాట్లాడారు. ఆమె కుటుంబం, జీవనోపాధి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు

వారి గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రి, అవసరమైన ఉపాధి కల్పించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకు పెన్షన్ రాలేదని చెప్పుకొచ్చారు. పర్మినెంట్‌గా షాపు పెట్టి, వారికి జీవనోపాధి కల్పించాలన్నారు.

అక్కడి నుంచి కొంత ముందుకెళ్లారు సీఎం చంద్రబాబు. మోటార్ మెకానిక్ షెడ్ యువకుడి ప్రవీణ్‌తో మాట్లాడుతూ అతడి షాపుకు వెళ్లారు. కాసేపు ఆ షాపు వద్ద కూర్చున్నారు. గ్యారేజ్ చూసి షాకయ్యారు. వెంటనే కలెక్టర్‌ని పిలిచి వివరాలు తెలుసున్నారు. మంచి ప్రాంతాన్ని గుర్తించి అక్కడ షాపు పెడితే అక్కడ ఉంటావా అని అడిగారు. సరేనని మెకానిక్ చెప్పాడు.

యువకుడికి స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇప్పించి లైఫ్‌లో సెటిల్ చేసేలా చూడాలని కలెక్టర్‌ని ఆదేశించారు. ఆ తర్వాత షాపులో ఉన్న సామాన్లు గురించి అడిగి తెలుసుకున్నారు. అవి పాడైపోయానని చెప్పుకొచ్చాడు. పని చేస్తాను గానీ, అందుకు సరైన పనిముట్లు లేవని తెలిపాడు. సరే తాను అధికారులతో మాట్లాడుతాను.. ధైర్యంగా ఉండు అని చెప్పి అక్కడి నుంచి వెళ్లారు సీఎం చంద్రబాబు.

ఒకే రోజు రెండు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటించారు. దీంతో అధికారుల్లో గుబులు మొదలైంది. ప్రస్తుతానికి రోడ్డు పక్కనున్న షాపులను మాత్రం పరిశీలించారు. ఇంకా ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లలేదు. అదే జరిగితే అధికారులకు ఇబ్బందులు తప్పవని అంటున్నారు.

ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్న సమయంలో ఆకస్మిక పర్యటనకు శ్రీకారం చుట్టారు సీఎం చంద్రబాబు. లోపాలుంటే అక్కడికి అక్కడే అధికారులను సస్పెండ్ చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం ముఖ్యమంత్రిని గమనిస్తున్నవాళ్లు మాత్రం, పాత రోజులు వస్తున్నాయని అంటున్నారు. ఆకస్మిక పర్యటనలు చేస్తానని ఇవాళ్టి పర్యటనతో నిరూపించారని అంటున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన సారయ్య



పరకాల,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పరకాల మండలం వెల్లంపల్లి గ్రామంలో పెండెల సారయ్య అద్వర్యంలొ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమాల వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నాలుబోలా కృష్ణయ్య, సమ్మిరెడ్డి,ఏకు మనోహర్, పెండెల క్రాంతి, పెండెల రవీందర్,.కిషోర్,ఏకు సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

మంథని,14 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సోమవారం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని బార్ అసొసియేషన్ అధ్యక్షులు కె వి ఎల్ ఎన్ హరిబాబు అధ్యక్షతన మంథని బార్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి మస్కుల సహేందర్ రెడ్డి, బొట్ల అంజనేయులు (ఏ.జి. పి), కోశాధికారి రాజేందర్, సీనియర్ న్యాయవాదులు చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, వ్యాస్ పాల్గొన్నారు.




## బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



మంథని,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. సోమవారం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని బార్ అసొసియేషన్ అధ్యక్షులు కె వి ఎల్ ఎన్ హరిబాబు అధ్యక్షతన మంథని బార్ అసోసియేషన్ ఆధ్వర్యములో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి మస్కుల సహేందర్ రెడ్డి, బొట్ల అంజనేయులు (ఏ.జి. పి), కోశాధికారి రాజేందర్, సీనియర్ న్యాయవాదులు చంద్రశేఖర్, భాస్కర్ రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, వ్యాస్ పాల్గొన్నారు

## ముక్కా సత్యనారాయణ ను సాహిత్య సార్వభౌమ బిరుదుతో సత్కరించారు





పెనుగంచిప్రోలు,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): హైదరాబాద్ కు చెందిన రామదాసు సాహితీ కళా సేవా సంస్థ వారు పెనుగంచిప్రోలుకు చెందిన ముక్కా సత్యనారాయణను సాహిత్య సార్వభౌమ బిరుదుతో సత్కరించారు. ఆదివారం నాడు చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో సంస్థ ద్వితీయ వార్షికోత్సవం జరిగింది. ఆహ్వానితులలో ఒకరైన సత్యనారాయణ అనుకోని కారణాల వలన హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయనపై గౌరవంతో సంస్థ అధ్యక్షులు దూత రామకోటేశ్వరరావు పురస్కార జ్ఞాపికను పంపినారు. ఇప్పటికే పలు బిరుదు పురస్కారాలు అందుకున్న సత్యనారాయణ సాహితీ ప్రస్థానంలో మరో మైలురాయిగా చెప్పవచ్చు. ఆయన రచించిన శివరూపం నా తత్వం ప్రస్తుతం ముద్రణ జరుగుతున్నది. ఈ ఏడాది మొత్తం నాలుగు పుస్తకాల ముద్రణ చేయబోతున్నట్లు సత్యనారాయణ తెలిపారు. వారికి ఈ బిరుదు రావడం పట్ల గ్రామానికి చెందిన ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏపీలో రాజకీయాలు చాప కింద నీరులా సాగుతున్నాయా?



ఏపీలో రాజకీయాలు చాప కింద నీరులా సాగుతున్నాయా? తొలిసారి మున్సిపాలిటీపై జెండా ఎగురవేయాలని జనసేన తహతహలాడుతోందా? కావాల్సిన బలం ఉన్నా ఎందుకు ఆలస్యం చేస్తోంది? జనసేనకు మున్సిపాలిటీ దక్కకుండా వైసీపీ రంగంలోకి దిగేసిందా? అందుకే ఆ మున్సిపాలిటీ విషయంలో డిలే అవుతుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.

ఏపీలో ప్రతిపక్షం లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. దాన్ని భర్తీ చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. క్రమంగా ఆ పార్టీ నేతలు రియాక్ట్ అవుతున్నారు. జనసేన బలంగా ఉన్న మున్సిపాలిటీలో జెండా ఎగురవేయాలని ఆలోచన చేస్తోంది. ఈ నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లాలో నిడదవోలు మున్సిపాలిటీ ఒకటి.

రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తులుజనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ లేరు. కానీ, రాజకీయంగా పావులు కదిపారు మంత్రి కందుల దుర్గేష్. రేపో మాపో మున్సిపాలిటీ ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టి దించాలని ఆలోచన చేస్తున్నారు. జనసేన ప్రయత్నాలు వైసీపీ అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ ఛాన్స్ ఇవ్వకూడదన్నది ఆ పార్టీ నేతల ఆలోచన. హైకమాండ్ సూచనలతో కొందరు నేతలు రంగంలోకి దిగేసి, మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం.2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నిడదవోలుని దాదాపుగా క్లీన్ స్వీప్ చేసింది వైసీపీ. మొత్తం 28 కౌన్సిలర్లకు 27 స్థానాలను గెలుచుకుంది. టీడీపీ కేవలం స్థానంతో సరిపెట్టుకుంది. అంటే అక్కడ జనసేనకు జీరో అన్నమాట. అలాంటి ప్రాంతంలో తెరవెనుక పావులు కదిపారు టూరిజం మంత్రి కందుల దుర్గేష్.

## ఏపీలో ఫుల్ డిమాండ్.. ప్రభుత్వానికి రిక్వెస్టులు, ఏంటి?

అసెంబ్లీ ఎన్నికల తర్వాత మున్సిపల్ ఛైర్మన్ ఆదినారాయణతోపాటు వైసీపీకి చెందిన 9 కౌన్సిలర్లు జనసేన గూటికి వచ్చేశారు. మార్చి 18కి మున్సిపాలిటీ పాలక మండలి ఏర్పడి నాలుగేళ్లు కావడంతో అదే నెల 20న వైసీపీకి చెందిన 17 మంది కౌన్సిలర్లు ఛైర్మన్ ఆదినారాయణపై కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. అందులో ముగ్గురు మళ్లీ జనసేన గూటికి వచ్చేశారు. దీంతో వైసీపీ బలం 14కు పడిపోయింది.

పావులు కదుపుతున్న వైసీపీ

అక్కడకు జనసేన బలం 13 కాగా, టీడీపీ గెలిచింది ఒక్కస్థానం. ప్రస్తుతం బలాబలాల సంఖ్య వైసీపీ–జనసేన కూటమికి సమానంగా వచ్చాయి. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు రంగంలోకి దిగారు. కౌన్సిలర్లతో మంతనాలు సాగిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జనసేనకు ఛాన్స్ ఇవ్వకూడదని హైకమాండ్ సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది.

జనసేన అధినేత పవన్ కల్యాణ్ అనుకోకుండా సింగపూర్ వెళ్లడంతో నిడదవోలు మున్సిపాలిటీలో ఛైర్మన్‌పై అవిశ్వాసం కాస్త ఆలస్యమైంది. ఈ విషయమై రేపో మాపో మంత్రి దుర్గేష్, అధినేతతో మాట్లాడి ఓకే చేయాలని భావిస్తున్నారట. అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే నిడదవోలు మున్సిపాలిటీలో పరిణామాలు వేగంగా మారిపోవడం ఖాయమని అంటున్నారు.

కందుల దుర్గేశ్ ఏ మాత్రం కష్టపడకుండానే తెర వెనుక సైలెంట్ గా పావులు కదిపారు. ఆయన వేసిన ప్లాన్‌కు వైసీపీ కౌన్సిలర్లు జనసేనలోకి మారిపోవడాన్ని ఆ పట్టణవాసులు ఊహించుకోలేపోతున్నారు. ఏపీలో అధికారం పోయిన తర్వాత వైసీపీ నుంచి స్థానిక సంస్థలు ఒకొక్కటి చేజారుతున్నాయి.తమ పార్టీ ప్రజా ప్రతినిధులను అధికార పార్టీ లాగేసుకుంటోందని అధినేత జగన్ సైతం మీడియా ముందు వాపోయారు కూడా.

## బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు అంబేద్కర్

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహనీయులు



భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు సోమవారం రోజున అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం లేని కృషిచేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. ఈ సమాజంలో కులం మతం లేదు మనుషులమందరం ఒక్కటే అని అంటరానితనాన్ని ఎదిరించి కులము అనే పదాన్ని కూకటీ వెల్లతో పెకిలించిన మహానీయుడు అంబేద్కర్ గారు అని అన్నారు ఈ దేశంలోఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు రిజర్వేషన్ కల్పించి ఉన్నంత స్థాయికి చేర్చిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ గారు అని అన్నారు ఈ భారత దేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని అందరికీ ఓటు హక్కు కల్పించి ఈ ప్రజాస్వామ్యంలో అందరం సమానమే అని చాటి చెప్పిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు వారి యొక్క జయంతి సందర్భంగా నేటి తరం యువత విద్యార్థులు ఎలాంటి అసమానతలు లేకుండా అంబేద్కర్ యొక్క ఆశయాల కోసం వారు కన్న కలల కోసం ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ బిరెడ్డి జస్వంత్ చెన్నూరి సాయికుమార్ మాసనీ ప్రదీప్ అభిషేక్ సన్నీ రాజ్ కుమార్ ఫయాజ్ భరత్ వినోద్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కొందరివాడు కాదు అందరివాడు




### - శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి

సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని రాజుపేట యందు అంబేద్కర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డా బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహెూన్నతుడు బాబాసాహెబ్ అని కొనియాడారు. అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, చిన్నతనం నుంచి అనేక అవరోధాలను ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి మార్గదర్శనం చేశారని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలనే లక్ష్యంతో దృఢమైన రాజ్యాంగాన్ని రూపొందించారని కొనియాడారు. దేశంలో వివిధ మతాలను వర్గాలను ఏకతాటిపై తీసుకొచ్చే ప్రజాస్వామ్య వ్యవస్థకు మూల కారణం రాజ్యాంగం అన్నారు.అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని, రాజ్యాంగం మార్చాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి నేడు రాజ్యాంగం కృషి చేస్తుందన్నారు. డా బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. అంబేద్కర్ మనందరి వాడని, సమ సమాజానిర్మానానికి రాజ్యాంగం కృషి చేస్తుందని,ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన కల్పించిన హక్కుల ద్వారానే నేడు దేశంలో అందరికీ సమన్యాయం పొందేందుకు వీలు పడిందని తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

### వేడుకలు నిర్వహించిన దళిత బహుజన పార్టీ నాయకులు




బెల్లంపల్లి,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు, కంటెస్టెడ్ పెద్దపల్లి ఎంపీ రాంచందర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ అణిచివేతకు గురియైన జాతుల నుండి ఉద్భవించిన మహనీయుడు అంబేద్కర్, సమ సమాజ నిర్మాణం కోసం, బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం పోరాటం చేసిన సామాజిక, రాజకీయ, ఆర్థికవేత్త, విశ్వజ్ఞాని డా.బాబాసాహెబ్ అంబేద్కర్.. కుల నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం తన తనువునంత ధారపోసిన త్యాగ శీలి స్ఫూర్తి ప్రధాత. సామాజిక రాజకీయ సిద్ధాంతకర్త మానవ చరిత్రలో అత్యంత ప్రభావితమైన వ్యక్తుల్లో అంబేద్కర్ ఒక్కరూ. భారత దేశ ప్రజల సమస్యలను అంబేద్కర్ అర్థం చేసుకున్నంతగా ఎవరూ అర్థం చేసుకోలేదు, కాబట్టి అంబేద్కర్ చూపిన బాటలో ఆయన ఆశయ సాధన కొరకు, మనందరం నడవటమే భారత దేశానికి అన్ని విధాలా శ్రేయస్కరం అని దళిత బహుజన పార్టీ అధ్యక్షులు, కంటెస్టెడ్ పెద్దపల్లి ఎంపీ చిప్పరీ కర్ణకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల ఈశ్వర్ చిప్పరి కర్నకర్ గంధం శంకర్ ఎన్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రంచించిన రాజ్యాంగం వల్లే స్వేచ్ఛగా జీవిస్తున్నాం

### సిఐటియూ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు గుమాస ప్రకాష్



నస్పూర్ ,14 ఏప్రిల్ క్రాంతిన్యూస్: సిఐటియూ మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు గుమాస ప్రకాష్ సిసిసి నస్పూర్ రైస్ మిల్లో అంబేద్కర్ గురించి ఈ విధంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే అందరం నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నాం. నేడు అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి పేరు పేరున అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తూ కృషి చేయాలి. ప్రపంచ స్థితిగతులు ఆయనకు తెలుసని, అందుకే అప్పగించారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావుల్లో అగ్రగణ్యులు. భారతదేశ పునర్నిర్మాణ దృష్టితో రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన చెక్కిన రాజ్యాంగ శిల్పంలో ప్రపంచ మానవతా సూత్రాలన్నీ ఇమిడి ఉన్నాయి. లౌకిక భావన, ప్రజాస్వామ్య వ్యవస్థలలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను దేశ ప్రజలకు లభించడానికి తీవ్రంగా కృషి చేశారు. ఆయన విశుద్ధంగా, వినిర్మలంగా, ద్వేష రహితంగా జీవించారు. అదే జీవన విధానం అందరికీ ఆచరణీయం. ఆయన సిద్ధాంతాలైన కుల నిర్మూలన, అస్పృశ్యతా నివారణ, ఆర్థిక సమానత్వం. మానవ హక్కులు, బహుజన సాధికారితలను సాధించడానికి మనందరం ముందుకెళ్ళాల్సిన చారిత్రక సందర్భమిది. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ కార్మికులు సురేందర్, మొగిలి, శేఖర్ ,శంకర్ ,శ్రీనివాస్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాయకులు రాములు పాల్గొనడం జరిగింది.

## ఆల్విన్ కాలనీ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు



::: శేర్లింగంపల్లి,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో ఎల్లమ్మ బండ మహంకాళి నగర్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఎల్లమ్మబండ చౌరస్తాలో ఎల్లమ్మబండ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి సతీష్ రావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి ప్రసాదించిన నాయకుడు భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొడియాడారు ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేస్తూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్



కోనరావుపేట,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మాజీ సింగిల్ విండో చైర్మన్ కేతిరెడ్డి లక్ష్మారెడ్డి సోమవారం రోజు గుండెపోటుతో ఆకస్మరణం చెందగా విషయం తెలుసుకున్న వేములవాడ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారి అంతిమయాత్రలో పాల్గొని వారి భౌతికాయానికి నివాళులు అర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూల మాలసిన డాక్టర్ సంతోష్ కుమార్



పరకాల,14 ఏప్రిల్ (రాజ్యపాలన): పరకాల మండలం లోని నాగారం గ్రామం లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్ . పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్తా రాజ భద్రయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ , జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబు యాదవ్ , బీజేపీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమ కన్వీనర్ కొమ్మిడి మహేందర్ రెడ్డి , కార్యక్రమ కో కన్వీనర్ లు దుమల నగేష్, కునూరు విరస్వామి ,జనరల్ సెక్రటరీ జంగిలి రాజేందర్ రావు ,కోశాదికారి ఎదునూరి లింగయ్య ,సీనియర్ నాయకులు గుండబోయిన నర్సయ్య, పుచ్చకాయల మల్లారెడ్డి ,బీజేవైఎం నాయకులు కాసగాని సాయి కుమార్ గారు,బూత్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బిక్షపతి, గొట్టే మొగిలి, పైడిపెల్లి మాజీ సర్పంచ్ సురేష్,పోచారం బూత్ అధ్యక్షులు గంపలపెళ్ళి రాజు, లక్ష్మిపురం బూత్ అధ్యక్షులు సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధీశాలి 134 జయంతి వేడుకలు



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు పెనుగంచిప్రోలు లోని తూర్పు బజారు మాలపల్లి లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో బి ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ చైర్మన్, మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ బొల్ల రవి కుమార్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చింతల సీతారామయ్య,జిల్లా ఎస్సీ సెల్ నేత తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి,జిల్లేపల్లి, సుదీర్ బాబు, తిరుపతమ్మ ఆలయ మాజీ చైర్మన్లు కాకాని, శ్రీనివాసరరావు, కర్ల. వెంకటనారాయణ,మాజీ జెడ్ పీ టీ సి గజ్జ. కృష్ణ మూర్తి, నలమోలు రాం ప్రసాద్, చుంచు రమేష్,గింజుపల్లి గోపి, గ్రామ టీడీపీ అధ్యక్షులు కొత్త పల్లి సతీష్ కుమార్ మరియు బిజెపి, నేతలు కల్లూరి. శ్రీవాణి, జనసేన నాయకులు తునికి పాటి శివ, గుజర్లపూడి నవీన్, పూలమాలవేసి నివాళులు అర్పించిన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌరుని నైతికాభివృద్దే నిజమైన దేశాభివృద్ధి అని చాటిన మహామేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తిశిఖరం, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలియజేస్తూ, ఈనాడు మనము ఇటువంటి ఉన్నత స్థానంలో ఉండటానికి కారణం ఆ మహనీయుడేనని అంతటి మహోన్నత వ్యక్తికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిఆ ర్ హై స్కూల్ చైర్మన్ సముద్రాల రామారావు, ముళ్లగిరి రాంబాబు, బుద్ధా రమణ, మాజీ ఎంపీటీసి కనపర్తి రామాదేవి, చింతల పాండవులు, దొడ్ల వెంకటేశ్వర్లు, కంభం చిరంజీవి, పొట్టపింజర రాము,ముళ్లపాటి రాము,దుంపల కళ్యాణ్, ముచ్చు గోపి, రామకృష్ణ, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూల మాలసిన డాక్టర్ సంతోష్ కుమార్

పరకాల,14 ఏప్రిల్ పరకాల మండలం లోని నాగారం గ్రామం లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. సిరంగి సంతోష్ కుమార్ . పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ మార్తా రాజ భద్రయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ పరకాల మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ , జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబు యాదవ్ , బీజేపీ సీనియర్ నాయకులు ఈ కార్యక్రమ కన్వీనర్ కొమ్మిడి మహేందర్ రెడ్డి , కార్యక్రమ కో కన్వీనర్ లు దుమల నగేష్, కునూరు విరస్వామి ,జనరల్ సెక్రటరీ జంగిలి రాజేందర్ రావు ,కోశాదికారి ఎదునూరి లింగయ్య ,సీనియర్ నాయకులు గుండబోయిన నర్సయ్య, పుచ్చకాయల మల్లారెడ్డి ,బీజేవైఎం నాయకులు కాసగాని సాయి కుమార్ గారు,బూత్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, బిక్షపతి, గొట్టే మొగిలి, పైడిపెల్లి మాజీ సర్పంచ్ సురేష్,పోచారం బూత్ అధ్యక్షులు గంపలపెళ్ళి రాజు, లక్ష్మిపురం బూత్ అధ్యక్షులు సంపత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామనపల్లి లో ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ జయంతి




జన్నారం,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ క్రాంతిన్యూస్ : కులాలకు అతీతంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ గ్రామ అధ్యక్షులు బోర్లకుంట వెంకటేష్ గ్రామ పెద్దలు జునుగురు లచ్చన్న జునుగురు ప్రశాంత్ జూనుగూరు విజయ్ కామేర రాజన్న దుర్గం దుర్గయ్య జునుగురు విష్ణు కామెరా భాను ప్రసాద్ గంధం చిన్నన్న బైకం సత్తయ్య జునుగూరు జయకర్ జూనుగురు సిద్దు మునిగెల శేఖర్ కామేర ప్రసాద్ యాట పోషం దుర్గం రాజన్న కామెర దినేష్ కామెరా మనోజ్ కవ్వాల మాజీ సర్పంచ్ లకవత్ సక్రు నాయక్ అల్లాటి రాజన్న ముజ్జు తప్పేట్ల ముత్తన్న కండ్లె దుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### యువత అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకెళ్లాలి



కోనరావుపేట,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్): మహనీయులను స్మరిస్తూ అంబేద్కర్ ఆశయాల దిశగా ప్రతి ఒక్కరు ముందుగు సాగాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక వివక్షను జయించి, అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా ,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, అన్ని వర్గాల ప్రజలకు సమాన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి , అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు. అంబేద్కర్ జీవితం,బోధనల నుండి ప్రేరణ పొంది,ఆయన ఆశయాల దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కులేరి చంద్రయ్య, మాల మహానాడు మండల అధ్యక్షులు మాందాల శ్రీనివాస్, ఎంపీడీవో శంకర్ రెడ్డి, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎస్సై ప్రశాంత్ రెడ్డి, అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు యాస శంకరయ్య, ప్రధాన కార్యదర్శి మాందాల సంజీవ్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు బత్తుల దీపక్, ఆయా పార్టీల అధ్యక్షులు, నాయకులు, కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ కి నివాళులు



పరకాల ,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): పరకాల మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో ఒకటో వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు “మడికొండ బ్రదర్స్” ఆధ్వర్యంలో డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించిన స్థానిక శాసన సభ్యులు . రేవూరి ప్రకాష్ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య , టీపీసీసీ నాయకులు కుచన రవళి రెడ్డి మరియు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు.

## అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీ. కార్పొరేటర్ దొడ్ల



,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ క్రాంతిన్యూస్: భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ దాదాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ఆల్విన్ కాలనీ వివేకానంద నగర్ కాలనీ డివిజన్లలోని పలు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితను అమానుషం అని భారతీయులందరూ సమానమని చాటి చెప్పి మరో 100 సంవత్సరాలకు కూడా దేశాన్ని నడపగలిగే రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి డాక్టర్ అంబేద్కర్ అడుగుజాడలలో అందరూ నడుస్తూ ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ వివేకానంద నగర్ డివిజన్లకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భవిష్య సేవా సంస్థ ఆధ్వర్యంలో గుండేడు గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభం

### కమలాపూర్ సిఐ హరికృష్ణ, సంస్థ అధినేత నాగపురి రాజు



క్రాంతిన్యూస్ కమలాపూర్,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గుండేడు గ్రామంలో భవిష్య సేవా సంస్థ అధినేత నాగపురి రాజు తన స్వంత ఖర్చులతో గ్రామంలో మూడు సీసీ కెమెరాలను కమలాపురం సిఐ ఈ హరికృష్ణ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ మూడు సీసీ కెమెరాలు బస్టాండ్ కూడలిలోనే కన్నూరు రహదారికి ఒకటి, జమ్మికుంట రహదారిలో రెండవది, మర్రి పెల్లి గూడెం రహదారికి మూడోదిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధినేత నాగపురి రాజు మాట్లాడుతూ నేటి సమాజంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నటువంటి అఘాయిత్యాలను నివారించుట కొరకు, ఈ సీసీ కెమెరాలు మా గ్రామంలో చాలా ఉపయోగపడతాయని, దీని ద్వారా ప్రజలు కూడా జాగ్రత్తగా ఉంటారని, ఈ కెమెరాల ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సిఐ ఈ. హరికృష్ణ, గ్రామ ఎంపీటీసీ మేకల రవి, మాజీ ఎంపీపీ లక్ష్మణరావు, సాంబరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

KR TV మన క్రాంతి
మంగళవారం 15 ఏప్రిల్ 2025
ఆరోగ్య క్రాంతి
epaper.krtvnews.com

# ఎండాకాలం.. చల్లచల్లగా ఐస్ వేసిన జ్యూస్ లు తాగుతున్నారా? జాగ్రత్త!

హెల్త్ న్యూస్ ,14 ఏప్రిల్ క్రాంతిన్యూస్ ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి.



ఎండాకాలంలో చల్లచల్లని కూల్ కూల్ గా ఉండే జ్యూసులు తాగడాన్ని చాలామంది ఇష్టపడుతుంటారు. ఇంట్లో జ్యూసులు తయారు చేసుకోలేని వారు, బయట జ్యూస్ పాయింట్ల మీద ఆధారపడుతుంటారు. అయితే జ్యూస్ పాయింట్స్ వద్ద తయారు చేసే జ్యూసులు ఏమాత్రం మంచిది కాదని, వాటిలో వినియోగించే ఐస్ తో కూడా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## రా ఐస్ వేసిన జ్యూస్ లతో అనారోగ్యాలు

సాధారణంగా మంచినీళ్లతో ఇంట్లో తయారు చేసుకునే ఐస్ క్యూబ్స్ బాగానే ఉంటాయి. కానీ బయట జ్యూస్ పాయింట్ల వద్ద దొరికే రా ఐస్ మాత్రం అనేక ఆరోగ్య ప్రమాదాలకు కారణమని చెప్పొచ్చు. దీనిని శుభ్రమైన నీళ్లతో తయారు చేయకపోవడం వల్ల, వీటిలో కలుషితాలు, మలినాలు ఉండే అవకాశం ఉంటుంది. రా ఐస్ లో హానికరమైన బ్యాక్టీరియా ఉండడంవల్ల ఇది అనేక రోగాలకు కారణమవుతుంది.

## ఐస్ వేసిన జ్యూస్ లతో ఈ అనారోగ్య సమస్యలు

రా ఐస్ లో నోరో వైరస్, ఈకోలీ వంటి బ్యాక్టీరియా ఉంటాయి. ఇవి వ్యాధి కారకాలుగా చెప్పవచ్చు. అయితే ఈ రా ఐస్ తో తయారు చేసిన జ్యూసులు తాగినప్పుడు జీర్ణ సంబంధితమైన సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. వీటితో గొంతు నొప్పి, దగ్గు, జలుబు వంటి సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. వాంతులు , విరోచనాలు, డీహైడ్రేషన్ వంటి సమస్యలు కూడా రావచ్చు.

## బయట జ్యూస్ పాయింట్ల వద్ద జ్యూస్ తాగొద్దు

ఆస్తమా, బ్రాంకైటిస్, సైనస్ వంటి సమస్యలు ఉన్నవారు ఈ రా ఐస్ తో తయారు చేసినటువంటి జ్యూసులు తాగకుండా ఉంటేనే మంచిది. విపరీతమైన ఎండల్లో తీవ్రమైన దాహంతో ఉన్నవాళ్లు జ్యూస్ పాయింట్స్ వద్దకు వెళ్లి చల్ల చల్లగా వేసిన ఐస్ తో ఉన్న జ్యూస్లను ఒకటికి రెండు గ్లాసులు తాగుతూ ఉంటారు. ఇది తీవ్ర ఆరోగ్య సమస్యలను కలిగిస్తుందని, సాధ్యమైనంత వరకు బయట జ్యూస్ లు తాగకుండా ఉంటేనే మంచిదని చెబుతున్నారు. ఒక జ్యూస్ లు మాత్రమే కాదు బయట రా ఐస్ తో తయారు చేసిన ఏ పానీయాలను తాగకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు.

# వంద రకాల వ్యాధులకు నయం చేయగలిగే దివ్యమైన ఆకు ఇది

హెల్త్ న్యూస్ ,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): మునక్కాయలను మనం వివిధ రకాల వంటలలో చేర్చి ఆహారంగా తీసుకుంటాము , అయితే మునక్కాయలే కాకుండా మునగ ఆకులోను అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలున్నాయని చాలా మంది ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వందల ఏళ్ల నుంచే మన పూర్వీకులు మునగాకును ఒక మెడిసిన్ గా కూడా ఉపయోగిస్తున్నారు.

మునగాకు లో విటమిన్స్, అమైనో యాసిడ్స్, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి.

నేరుగా ఉపయోగించకుండా లేత ఆకులను తీసుకొని చల్లటి నీటిలో శుభ్రంగా కడిగి కడిగిన ఆకులను ఎండలో ఎండబెట్టుకొని వాటిని పొడి చేసుకోవాలి.



వందగ్రాముల మునగాకులో వుండే పోషక పదార్థాలు ఇవే

పిండి పదార్థాలు - 13.4 గ్రాములు.
ఫ్యాట్స్ - 17 గ్రాములు.
మాంసకృత్తులు - 6.7 గ్రాములు
కాల్షియం - 440 మిల్లీ గ్రాములు.
పాస్పరస్ - 70 మిల్లీ గ్రాములు
ఐరన్ - 7 మిల్లీ గ్రాములు.
సి' విటమిన్ - 200 మిల్లీ గ్రాములు.
ఖనిజ లవణాలు - 2.3 శాతం.
పీచు పదార్థం - 0.9 మిల్లీ గ్రాములు.
ఎనర్జీ - 97 కేలరీలు.

మునగాకు ఇలా తీసుకుంటే షుగర్ తగ్గుతుంది

మునగాకులో పోషకాలు కూడా అధికంగా ఉంటాయి. మునగాకు తినడం వలన కంటి చూపు మెరుగుపడుతుంది.మహిళలు రోజుకి 7గ్రాముల మునగాకు పొడిని 3 నెలల పాటు రెగ్యులర్ గా తీసుకుంటే, వారి శరీరంలో 13.5శాతం బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

ఇలా ఉపయోగిస్తే చర్మ సంబంధిత వ్యాధులు మాయం

యాంటి ఆక్సిడెంట్ లు మునగాకులో ఉండటం వలన చర్మ సంబంధిత వ్యాధుల సమస్యలను అరికడతాయి. చర్మం పై మొహం మీద నల్లమచ్చలు ,మొటిమలు ఏర్పడిన మునగాకుతో నయం చేసుకోవచ్చు . మునగాకు చర్మాన్ని మృదువుగా మరియు తేమగా వుంచుతుంది అయితే మునగాకుని

మునగాకుతో ఈ లాభాలు

ఆ పొడిని నీళ్లలో కలిపి మొహం మీద లేదా బాడీకి నల్ల మచ్చలు ఏర్పడినచోట రాసుకుంటే మచ్చలు తగ్గుతాయి..లేదా ఆకులను కడిగి కొద్దిసేపు నీటిలో మరిగించి ఆ నీటిని తాగడం వలన చర్మ సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అలాగే జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మలబద్దకం సమస్య ఉన్నవారికి మేలు జరుగుతుంది.

మూత్ర పిండాల సమస్యతో బాధపడుతున్నారా?

మునగాకుల రసం తాగితే మూత్ర పిండాల సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. మూత్ర పిండాలలో రాళ్ళు ఉండి కడుపులో నొప్పి రావడం, మూత్ర విసర్జన సమయంలో మంట ఉన్న వారికి మంచి ఉపశమనం కలుగుతుంది.. క్రమం తప్పకుండా ఒక వారం రోజులు తాగితే వారికి మూత్ర పిండాలలో రాళ్ళు కరిగిపోతాయి..


మునగాకు రసం తాగిన ఒక గంట తరువాత తగిన మోతాదులో చల్లని మంచినీరు తాగాలి. మూత్ర విసర్జనలో రాళ్ళు పోతాయి.

కీళ్ళనొప్పులు ,రేచీకటి సమస్యతో ఇబ్బందా?

కీళ్ళ నొప్పులు,రేచీకటి నుండి విముక్తి పొందటానికి మునగాకును పప్పులో వేసుకొని వండుకోవాలి. లేదా మునగాకుతో కూర చేసుకొని తినడం వలన ఎక్కువ పోషకాలు మన బాడీకి లభిస్తాయి. ఈ విధంగా వారంలో రెండు మూడు సార్లు తింటే పైన చెప్పిన వ్యాధుల నుండి విముక్తి కలుగుతుంది.

# మొబైల్ చూస్తూ

## మలవిసర్జన చేస్తున్నారా? అయితే అంతే..!!



హెల్త్ న్యూస్ ,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):చాలా మ ఉంటుంది. మరికొందరు లెట్రిన్లో కూర్చొని పేపర్ చేతిలో పట్టుకుంటేగానీ మలవిసర్జన చేయలేరు. కొంతకాలానికి ఇది ఓ వ్యసనంగా మారిపోతుంది. ఇది వ్యసనంతో పాటు అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని అంటున్నారు.మొబైల్ ఫోనుతో బాత్రూంకు తీసుకెళ్లే అలవాటు మిమ్మల్ని అనారోగ్యానికి గురిచేస్తుంది. ఇలా చేయడం వల్ల ప్రమాదకరమైన బ్యాక్టీరియాను బాత్రూమ్ నుంచి ఇంట్లోకి తీసుకొస్తారు. ఇది పలు అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని చెపుతున్నారు. అసలే కరోనా వైరస్ లాంటి వ్యాధులు ప్రపంచ దేశాలను కలవరవపాటుకు గురిచేశాయి. ప్రపంచ వ్యాప్తంగా మారణహోమం సృష్టించాయి. గతంలో పెద్దవారిలో మాత్రమే కనిపించే పైల్స్ సమస్య ఇపుడు యువతలో కూడా కనిపిస్తుంది. పైల్స్ సమస్య కారణంగా మీ మొబైల్సను టాయిలెట్‌కు తీసుకెళ్లడం చేస్తుంటారు. అయితే, మీరు మొబైల్‌తో బాత్రూమ్‌ల కూర్చొన్నపుడు, ఫోనుపైన మీ పూర్తి శ్రద్ధ ఉంటుంది. ఈ కారణంగానే మీరు సాధారణ సమయం కంటే ఎక్కువ సమయం మరుగుదొడ్డిలోనే ఉండే అవకాశం ఉంది. ఇలా చేయడం వల్ల హేమెరాయిడ్స్ అంటే పైల్స్ వచ్చే ప్రమాదం పెంచుతుంది. కాబట్టి ఇకనైనా మొబైల్ ఫోనును టాయిలెట్‌లోకి తీసుకెళ్లకండి.

# వేసవిలో కీరదోసను ఎందుకు తినాలో తెలుసా?



హెల్త్ న్యూస్ ,14 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): కీరదోస. వీటిని తీసుకుంటుంటే జీర్ణక్రియ సజావుగానూ, బరువు అదుపులో వుంటుంది.కీరదోసలో 95 శాతం వరకూ నీరు వుంటుంది కనుక శరీరంలో నీటి శాతాన్ని తగ్గకుండా చూస్తాయి.కీరదోసలో విటమిన్ ఎ, విటమిన్ కె, విటమిన్ సి, పొటాషియం, క్యాల్షియం, పీచు పదార్థాలతో పాటు ఎన్నో పోషకాలుంటాయి. కీరదోసలో వుండే క్యాల్షియం ఎముక పుష్టికి దోహదపడుతుంది.కిడ్నీలు, మెదడు పనితీరుకు కూడా కీరదోసలో వుండే పోషకాలు మేలు చేస్తాయి.కీరదోసలో వుండే పీచు పదార్థం పేగు కదలికలను మెరుగుపరిచి మలబద్ధకం దరిచేరకుండా చేస్తుంది.చక్కెర, పిండిపదార్థాలు, క్యాలరీలు తక్కువగా వుండటం వల్ల వీటిని తిన్నప్పటికీ బరువు అదుపులోనే వుంటుంది.కీరదోసలో వుండే సీయూబీ రక్తనాళాల్లో కొవ్వు పూడికలు లేకుండా చేయడంతో గుండెకి ఎంతో మేలు చేస్తుంది.

# క్రీడలు



## ఐసీసీ క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా సౌరవ్ గంగూలీ పునర్నియామకం

స్పోర్ట్స్ న్యూస్ ,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): ఐసీసీ (అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్) మెన్స్ క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పునర్నియమితుడయ్యాడు. ఈ విషయాన్ని ఐసీసీ గ్లోబల్ గవర్నింగ్ బాడీ ఆదివారం (ఏప్రిల్ 13) ప్రకటించింది. గంగూలీ దీర్ఘకాల సహచరుడు వీవీఎస్ లక్ష్మణ్ కూడా ప్యానెల్ సభ్యులలో ఒకరిగా మళ్లీ ఎంపికయ్యారు.



2000 నుండి 2005 వరకు భారత జట్టుకు నాయకత్వం వహించిన గంగూలీ 2021లో తొలిసారి ఐసీసీ పురుషుల క్రికెట్ కమిటీ ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. నాటి నుంచి గంగూలీ ఈ పదవిలో కొనసాగుతున్నారు. 52 ఏళ్ల గంగూలీ భారత లెజెండరీ స్పిన్నర్ అనిల్ కుంబ్లే నుండి ఈ పదవిని స్వీకరించారు. కుంబ్లే గరిష్టంగా అనుమతించబడిన మూడు మూడు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసిన తర్వాత పదవీ విరమణ చేశారు.


గంగూలీ, లక్ష్మణ్‌లతో పాటు కొత్తగా ఏర్పాటు చేయబడిన కమిటీలో ఆఫ్ఘనిస్తాన్ మాజీ ఆటగాడు హమీద్ హసన్, వెస్టిండీస్ బ్యాటింగ్ ఐకాన్ డెస్మండ్ హేన్స్, దక్షిణాఫ్రికా ప్రస్తుత టెస్ట్ మరియు వన్డే జట్టు కెప్టెన్ టెంబా బవుమా, ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ జోనాథన్ ట్రాట్ ఉన్నారు.

మహిళల క్రికెట్ కమిటీ విషయానికొస్తే.. న్యూజిలాండ్ మాజీ ఆఫ్ స్పిన్నర్ కేథరిన్ క్యాంప్‌బెల్ ఛైర్ పర్సన్‌గా ఎంపిక కాగా, ఆస్ట్రేలియా మాజీ క్రీడాకారిణి అవ్రిల్ ఫాహే, క్రికెట్ దక్షిణాఫ్రికా ఫోలెట్సి మోసేకి ఇతర సభ్యులుగా ఉన్నారు.

ఆఫ్ఘనిస్తాన్ మహిళా క్రికెటర్ల కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఆఫ్ఘనిస్తాన్ మహిళా క్రికెటర్ల భవితవ్యంపై ఐసీసీ కీలక చర్య తీసుకుంది. తాలిబన్ల పాలన ప్రారంభమైన తర్వాత తీవ్రంగా ప్రభావితమైన ఆఫ్ఘనిస్తాన్ మహిళా క్రికెట్‌కు పునరుజ్జీవనం కలిగించేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది.

తాలిబన్ పరిపాలనలో మహిళలు క్రీడల్లో పాల్గొనలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కొందరు ఆఫ్ఘనిస్తాన్ మహిళా క్రికెటర్లు ఆస్ట్రేలియా లాంటి దేశాలకు శరణార్థులుగా వెళ్లి క్రికెట్ ఆడుతున్నారు. ఇలాంటి వారితో పాటు క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోవాలనుకునే ఆఫ్ఘనిస్తాన్ యువతులకు మద్దతుగా ఐసీసీ ఈ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఆఫ్ఘన్ మహిళా క్రికెట్‌కు మద్దతు నిధిని ప్రారంభిస్తున్న విషయాన్ని ఐసీసీ అధ్యక్షుడు జై షా ఓ అధికారిక ప్రకటనలో తెలిపారు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బస చేసే హోటల్‌లో అగ్నిప్రమాదం



స్పోర్ట్స్ న్యూస్ 1 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో అగ్నిప్రమాదం జరిగింది. మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన హోటల్ యాజమాన్యం వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు.

సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఆర్పివేశారు. మొదటి అంతస్తులో విద్యుత్ వైర్లు కాలడంతోనే ప్రమాదం జరిగినట్లు ఫైర్ సిబ్బంది15 తెలిపారు. ప్రస్తుతం హోటల్‌లో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు చెప్పారు. ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ఆ హోటల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు బస చేస్తున్నట్లు తెలుస్తోంది. మంటల ధాటికి పరిసర ప్రాంతాల్లో దట్టంగా పొగలు అలముకున్నాయి. దీంతో హోటల్‌లో అలజడి చెలరేగింది. టూరిస్టులు, సిబ్బంది భయాందోళనకు గురై బయటకు పరుగులు తీశారు.

## 35 లక్షల ఖరీదైన వైద్య పరికరాలు ఆస్పత్రికి విరాళం ఇచ్చిన శుభమన్ గిల్



స్పోర్ట్స్ న్యూస్ ,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):భారత క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్ ఔదార్యాన్ని ప్రదర్శించారు. మొహాలీలో ఉన్న ఫేజ్ 4 సివిల్ హాస్పిటల్‌కు మెడికల్ పరికరాలను డొనేట్ చేశారు. సుమారు 35 లక్షల ఖరీదైన హెల్త్‌కేర్ ఎక్విప్మెంట్‌ను శుభమన్ అందజేసినట్లు తెలుస్తోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ(సీఎస్ఆర్) ప్రోగ్రామ్‌లో భాగంగా క్రికెటర్ శుభమన్ సీక్రెట్‌గా ఆ డొనేషన్ చేశారు. ఆ ప్రాంతంలో వైద్య సేవల్ని మరింత బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో గిల్ ఆ ఛారిటీలో పాల్గొన్నారు.విరాళం ఇచ్చిన ఎక్విప్మెంట్‌లో వెంటిలేటర్లు, ఐసీయూ బెడ్లు, ఆపరేషన్ థియేటర్ టేబుళ్లు, సీలింగ్ లైట్లు, సిరంజి పంపులు, ఎక్స్ రే మెషీన్లు ఉన్నట్లు సివిల్ సర్జన్ డాక్టర్ సంగీత జైన్ తెలిపారు. ఆస్పత్రికి విరాళం అందజేసిన గిల్‌కు ఆ డాక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. హాస్పిటల్ రిక్వైర్మెంట్‌ను బట్టి .. ఆ ఎక్విప్మెంట్‌ను కేటాయించనున్నట్లు ఆమె చెప్పారు. మొహాలీ పట్టణంతో గిల్‌కు అనుబంధం ఉంది. ఆ సిటీలోనే అతను క్రికెట్ శిక్షణ పొందాడు. ప్రస్తుతం అక్కడే ఇల్లు కట్టుకుంటున్నాడు.

## సూపర్ ఇన్నింగ్స్.. ఇంగ్లాండ్‌తో టెస్టుల్లో అతడు ఉండాల్సిందే: రాయుడు

స్పోర్ట్స్ న్యూస్ ,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ):ఐపీఎల్‌లోకి పునరాగమనం చేసి అద్భుతమైన ఇన్నింగ్స్‌తో కరుణ్ నాయర్ ఆకట్టుకున్నాడు. ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన కరుణ్ ముంబయిపై 40 బంతుల్లోనే 89 పరుగులు చేశాడు. మూడేళ్ల తర్వాత నాయర్ ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాడు. 2018 తర్వాత తొలి హాఫ్ సెంచరీ కావడం గమనార్హం. గతేడాది దేశవాళీ సీజన్‌లో కరుణ్ నాయర్ భారీగా పరుగులు రాబట్టాడు. దీంతో అతడిని మళ్లీ జాతీయ జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లూ పెరిగాయి. ఇప్పుడీ ఇన్నింగ్స్‌తో కరుణ్‌ను ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపిక చేయాలని మాజీ క్రికెటర్ అంబటి రాయుడు వ్యాఖ్యానించాడు.



'కరుణ్ నాయర్ పట్టుదల అద్భుతం. పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు ఎదుర్కొనేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలి. కెరీర్‌లో ప్రతి క్రికెటర్‌కూ ఇలాంటి పరిస్థితి ఎదురవుతుంది. దానిని తట్టుకోవడం తేలికేం కాదు. చాలా తక్కువమంది మాత్రమే ఇలాంటి వాటి నుంచి బయటపడ్డారు. ఈ జాబితాలో కరుణ్ నాయర్ ఉంటాడు. ఎందుకంటే భారత దేశవాళీ సిస్టమ్ దెబ్బతింటే మాత్రం కరుణ్ నాయర్ వంటి క్రికెటర్లు మళ్లీ పునరాగమనం చేసేందుకు సిద్ధమయ్యేవాళ్లే కాదు. మన చుట్టూ ఎన్నో అంశాలు మానసికంగా ప్రభావం చూపిస్తాయి. క్రికెట్ అనేది చాలా త్వరగా మారిపోయే క్రీడ. ఎన్నో మార్పులు వస్తుంటాయి. కరుణ్ నాయర్ మాత్రం తన ఆశయంలో మార్పు లేదని నిరూపించాడు. ఎప్పుడూ కష్టపడటాన్ని వదల్లేదు. తప్పకుండా జాతీయ జట్టుకు మళ్లీ ఆడతాననే నమ్మకంతో ఉన్నాడు. టెస్టుల్లోకి పునరాగమనం కోసం సిద్ధమయ్యాడు. అందుకే, ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌కు కరుణ్‌ను ఎంపిక చేయాలి. అతడికి అర్హత ఉందని భావిస్తున్నా" అని రాయుడు వెల్లడించాడు. ఇంగ్లాండ్‌తో జూన్ నుంచి ఐదు టెస్టుల సిరీస్‌ను టీమ్ఇండియా ఆడనుంది

## పియాస్ట్రి... మళ్లీ గెలిచాడు

స్పోర్ట్స్ న్యూస్ ,14 ఏప్రిల్ (క్రాంతిన్యూస్ ): క్వాలిఫయింగ్‌లో కనబరిచిన జోరును ప్రధాన రేసులోనూ కొనసాగించిన మెక్‌లారెన్ జట్టు డ్రైవర్ ఆస్కార్ పియాస్ట్రి ఈ సీజన్‌లో రెండో విజయాన్ని అందుకున్నాడు. ఫార్ములావన్ 2025 సీజన్‌లో భాగంగా ఆదివారం జరిగిన సీజన్ నాలుగో రేసు బహ్రెయిన్ గ్రాండ్‌ప్రిలో పియాస్ట్రి విజేతగా నిలిచాడు. 'పోల్ పొజిషన్'తో రేసును ఆరంభించిన ఆస్ట్రేలియాకు చెందిన పియాస్ట్రి... నిర్ణీత 57 ల్యాప్‌లను అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 1 గంట 35 నిమిషాల 39.435 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు.


ఈ సీజన్‌లో చైనా గ్రాండ్‌ప్రిలోనూ పియాస్ట్రి టైటిల్ సాధించాడు. మెర్సిడెస్ జట్టుకు చెందిన జార్జి రసెల్ రెండో స్థానాన్ని పొందగా... మెక్‌లారెన్‌కే చెందిన లాండో నోరిస్ మూడో స్థానంలో నిలిచాడు. గత నాలుగేళ్లుగా ప్రపంచ చాంపియన్‌గా నిలుస్తున్న రెడ్‌బుల్ జట్టు డ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ ఆరో స్థానంతో సరిపెట్టుకోగా... ఫెరారీ తరఫున తొలిసారి



బరిలోకి దిగిన లూయిస్ హామిల్టన్ ఐదో స్థానాన్ని సాధించాడు.

24 రేసుల ఈ సీజన్‌లో నాలుగు రేసులు పూర్తయ్యాయి. 77 పాయింట్లతో లాండో నోరిస్ అగ్ర స్థానంలో... 74 పాయింట్లతో ఆస్కార్ పియాస్ట్రి రెండో స్థానంలో... వెర్‌స్టాపెన్ 69 పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నారు. సీజన్‌లోని ఐదో రేసు సౌదీ అరేబియా గ్రాండ్‌ప్రి ఈనెల 20న జిద్దా నగరంలో జరుగుతుంది.

## పారితోషికాల్లో వ్యత్యాసం ఎందుకు?



సినిమాల్లో నటీనటుల సమాన పారితోషికం గురించి ఇప్పటికే ఎంతోమంది మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ అసమానతలపై సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన అభిప్రాయాన్ని తెలిపారు. హీరోయిన్స్ ఈ విషయంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఇద్దరూ ఒకేలా కష్టపడుతున్నప్పుడు పారితోషికాల్లో మాత్రం వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు.

“ఇప్పటికి నేను ఎన్నో సినిమాల్లో నటించాను. నటీనటులిద్దరూ ఒకేలా కష్టపడతారు. కానీ, వారికి ఇచ్చే పారితోషికాల్లో మాత్రం వ్యత్యాసం ఉంటుంది. సమానమైన డిమాండ్ ఉన్న పాత్రలు చేసినప్పటికీ పారితోషికం విషయంలో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. పరిశ్రమలో నన్ను ఇబ్బందిపెట్టే విషయాల్లో ఇదీ ఒకటి. అందుకే నేను దీన్ని పునరావృతం చేయకూడదని భావిస్తున్నా. దీనిలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నా. గత పరిస్థితులను నేను మార్చలేను. మార్పు నాతోనే మొదలవ్వాలని నా సంస్థలో ఇలాంటి వ్యత్యాసం రాకుండా చూసుకుంటున్నాను” అని చెప్పారు. ఇక గతంలోనూ ఈ విషయంపై సమంత మాట్లాడారు. “నేను ప్రత్యక్షంగా కాకపోయినా ఈ విషయంపై పోరాడుతున్నాను. అలాగని సమానంగా పారితోషికం ఇవ్వాలని నేను పోరాడుతున్నట్లు కాదు.. కష్టాన్ని చూసి రెమ్యునరేషన్ ఇవ్వాలని నేను కోరుకుంటున్నాను. నా శ్రమ చూసి ‘మేము మీకు ఇంత పారితోషికం ఇవ్వాలనుకుంటున్నాం’ అని సినిమాకు చెందినవాళ్లే చెప్పాలి. అంతేకానీ నాకు ఇంత రెమ్యునరేషన్ ఇవ్వండి అని నేను యాచించాల్సిన అవసరం లేదు” అని చెప్పారు.

## ఆ విషయంలో ఎన్టీఆర్‌కి రుణపడి ఉంటా



దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ‘వార్ 2’. హృతిక్‌రోషన్‌తో టాలీవుడ్ అగ్రహీరో ఎన్టీఆర్ చేతులు కలపడంతో సినిమాపై అంచనాలు అంబరాన్ని తాకాయి. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది. కియారా అద్వాణీ కథానాయిక. అగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానుంది.

హిందీతోపాటు తెలుగు, తమిళ భాషల్లో కూడా సినిమాను విడుదల చేస్తారట. ఈ సినిమాలో ఎన్టీఆర్ రా ఏజెంట్‌గా నటిస్తున్నట్టు బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. గతంలో సల్మాన్, హృతిక్, షారుఖ్‌లు రా ఏజెంట్లుగా నటించి మెప్పించారు. వారి పాత్రలకు పూర్తి భిన్నంగా ఎన్టీఆర్ పాత్రను డిజైన్ చేశారట అయాన్ ముఖర్జీ. అంతేకాక హృతిక్‌తో ఢీ అంటే ఢీ అనేలా ఎన్టీఆర్ పాత్ర ఉంటుందట.

హృతిక్, ఎన్టీఆర్‌లపై చిత్రీకరించిన ప్రత్యేక గీతం సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని తెలుస్తున్నది. ఈ పాటలో ఈ ఇద్దరు హీరోలతో పాటు 500మంది డాన్సర్లు కూడా పాల్గొన్నారట. ప్రీతమ్ స్వరపరిచిన ఈ పాటకు బాస్కో మార్టిన్ కొరియోగ్రాఫర్‌గా వ్యవహరించినట్టు సమాచారం. ప్రస్తుతం సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. ఇదిలావుంటే. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న హృతిక్ ‘వార్ 2’తోపాటు ఎన్టీఆర్ గురించి కూడా ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు.

‘ ‘వార్ 2’ నా కెరీర్‌లోనే సులభంగా పూర్తయిన సినిమా. షూటింగ్‌ని పర్‌ఫెక్ట్‌గా ప్లాన్ చేసుకోవడం వల్లే ఇది సాధ్యమైంది. ఈ క్రెడిట్ అయాన్ ముఖర్జీదే. ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభవం. అతని ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నా. తనకెప్పుడూ రుణపడి ఉంటా. ‘వార్’తో పోల్చుకుంటే ‘వార్2’ అన్ని విధాలా బావుంటుంది. ఈ సినిమాలో నటించినందుకు గర్వంగా ఉంది.’ అంటూ చెప్పుకొచ్చారు హృతిక్ రోషన్.


## అరడజను సినిమాలతో బిజీ బిజీ



80ల్లో చిరంజీవి, బాలకృష్ణ ఏడాదికి ఏడెనిమిది సినిమాలు చేసేవారు. ఇప్పుడైతే ఒక స్టార్ హీరో ఏడాదికి ఒక సినిమా విడుదల చేస్తే గొప్ప. అయితే.. తమిళ అగ్ర హీరో ధనుష్ మాత్రం 80ల నాటి హీరోల స్పీడ్‌లో దూసుకుపోతున్నారు. ప్రస్తుతం ఆయన చేతిలో అరడజను సినిమాలున్నాయి. ఈ ఏడాదిలోనే రెండు సినిమాలు విడుదల కానున్నాయి.వాటిలో ఒకటి టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ‘కుబేర’ కాగా, రెండోది ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న ‘ఇడ్లీ కడై’. రీసెంట్‌గా ‘ఇష్క్ మైన్’ అనే బాలీవుడ్ సినిమాకు కూడా ఓకే చెప్పారు ధనుష్. ఈ క్రమంలోనే శేఖర్ కమ్ముల చెప్పిన కథను ఓకే చేసి, వెంటనే ఆయన దర్శకత్వంలోనే మళ్లీ నటించేందుకు రెడీ అయిపోయారు. అలాగే.. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఓ హారర్ థ్రిల్లర్లో నటించనున్నారు. వీటితోపాటు ఇళయరాజా బయోపిక్ ఎలాగూ ఉంది. ఇండియాలో ఇంత బిజీగా ఉన్న స్టార్ హీరో బహుశా ఎవరూ లేరేమో.

## నా జుట్టు అందరికీ ఓ వింత!.. కథానాయిక నిత్య మీనన్

ఎన్ని విమర్శలు ఎదురైనా.. వాటిని స్వీకరించి మీరేంటో నిరూపించుకోండని అంటోంది కథానాయిక నిత్య మీనన్ కొత్తదనం నిండిన పాత్రల్ని ఎంచుకుంటూ.. తన సహజమైన నటనతో ప్రేక్షకుల్ని మెప్పించే కథానాయికీమె. ప్రస్తుతం తమిళ కథానాయకుడు ధనుష్‌తో కలిసి ‘ఇడ్లీ కడై’ సినిమా చిత్రీకరణలో బిజీగా



ఉన్న ఈమె.. తన రూపాన్ని మార్చుకోమని ఎంతో మంది విమర్శించారని ఓ సందర్భంలో పంచుకుంది. “పాఠశాల, కళాశాల రోజుల నుంచే నా జుట్టుతో ఎప్పుడూ సమస్య ఉండేది. నా మొదటి సినిమా చేస్తున్నప్పుడు కొందరు “ఈ జుట్టు ఏమిటి? ఇది చాలా వింతగా ఉంది” అని అన్నారు. కానీ ఇప్పుడు అందరూ ఈ రింగుల జుట్టునే ఇష్టపడతారు. కానీ ఆ రోజుల్లో ఇది అందరికీ ఓ వింతలా కనిపించింది.‘మీరు చాలా పొట్టిగా, లావుగా, మీ కనుబొమ్మలు పెద్దవిగా ఉన్నాయి’.. ఇలాంటి మాటలు కూడా నాకు ఎదురయ్యాయి. ఈ మాటలు నన్ను చాలా ప్రభావితం చేస్తుంటాయి. ప్రభావితం చేయాలి కూడా. అప్పుడే మీరు ఆ సవాళ్లను ఎదుర్కొగలరు. కానీ ఎన్ని విమర్శలు ఎదురైనా ఎప్పుడూ నా రూపాన్ని మార్చుకోవడానికి ప్రయత్నించలేదు. నాలాగే ఉండి నేనేంటో నిరూపించుకోవాలనుకున్నా. నా దృష్టిలో శారీరక రూపాన్ని బట్టి మనుషుల్ని అంచనా వేయడమనేది సరియైన ఆలోచన కాద”ని చెప్పుకొచ్చింది నిత్య.

## శ్రీలీలతో పోలుస్తూ కామెంట్.. నాకంత తొందరలేదన్న నిధి అగర్వాల్



‘హరిహర వీరమల్లు’ , ‘ది రాజాసాబ్’ చిత్రాల రిలీజ్‌ల కోసం నటి నిధి అగర్వాల్ ఎదురుచూస్తోన్న విషయం తెలిసిందే. ఆయా చిత్రాల రిలీజ్‌లను పక్కనపెడితే హీరోయిన్‌గా టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ ఆమె నుంచి వరుస సినిమాలు రాకపోవడంపై ఓ నెటిజన్ విమర్శ చేశాడు. ఆమె తర్వాత ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన యువ నటి శ్రీలీల ఫిల్మోగ్రఫీతో పోలుస్తూ వ్యంగ్యంగా పోస్ట్ పెట్టాడు. “2019లో విడుదలైన ‘ఇస్మార్ట్ శంకర్’ తర్వాత ఆమె ఏం చేసింది? ఎన్ని సినిమాలు చేసింది? 2021లో వచ్చిన శ్రీలీలను చూడండి 20 సినిమాలు చేసింది” అని ఎక్స్ వేదికగా అతడు పెట్టిన పోస్ట్ నిధి కంట పడింది. దీంతో ఆమె తనదైన శైలిలో బదులిచ్చారు. తన గురించి ఏమాత్రం బాధపడొద్దని అతడిని కోరారు.‘ఇస్మార్ట్ శంకర్’ తర్వాత ‘హీరో’ మూవీ చేసింది. తమిళంలో మూడు సినిమాలు చేసింది. అలాగే ‘హరిహర వీరమల్లు’కు సంతకం చేసింది. మంచి స్క్రిప్ట్‌లు అనుకున్న వాటికే నేను సంతకం చేస్తున్నా. అందుకోసం సమయం తీసుకుంటున్నా. కొన్నిసార్లు నా నిర్ణయం తప్పు అయి ఉండొచ్చు. కానీ, మంచి సినిమాల్లోనే భాగం కావాలనేది నా అభిప్రాయం. వరుస సినిమాలు చేసేయాలనే తొందర నాకు ఏమీ లేదు. ఈ ఇండస్ట్రీలోనే నేను ఉండాలనుకుంటున్నా. కాబట్టి, బ్రదర్.. నా గురించి నువ్వు ఏమీ బాధపడకు” అని ఆమె రిప్లై ఇచ్చారు.2017లో విడుదలైన ‘మున్నా మైఖేల్’ అనే హిందీ చిత్రంతో హీరోయిన్‌గా పరిచయమయ్యారు నిధి అగర్వాల్. ఆ తర్వాత ఏడాది ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తెలుగులో ఆమె నటించిన తొలి చిత్రం ‘సవ్యసాచి’. 2019లో విడుదలైన ‘ఇస్మార్ట్ శంకర్’ ఆమెకు హీరోయిన్‌గా గుర్తింపుతెచ్చి పెట్టింది. ఆ సినిమా విజయం తర్వాత నిధి.. తెలుగుతోపాటు తమిళంలోనూ సినిమాలు చేశారు. ప్రస్తుతం ఆమె ‘హరిహర వీరమల్లు’, ‘ది రాజాసాబ్’ కోసం వర్క్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తోన్న ‘హరిహర వీరమల్లు’ మే 9న విడుదల కానుంది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com